Registered No. 1118

బిడివర్తిత అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 8-1-42 గురువారము MADRAS, THURSDAY JANUARY 8, 1942 ★ No. 277

ఇండియన్ బ్యాంకు,
లిమిటెడ్.
(స్థాపితము - 1907)
హెడ్ ఆఫీసు : వార్తువీధిరోడ్, మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు. 60,00,000
వాటేపై, డబ్బులు వేయబడిన మూలధనము ...	రు. 48,00,000
వెచ్చించిన మూలధనము ...	రు. 12,80,000
రిజర్వు, వెచ్చించబడిన లాభములు, యితర నిధులు	రు. 21,28,200

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

మీ ఆల్బమ్‌కు మీకు ఇష్టమైన దృశ్యమును ఏరుకొనుడు



"కోడక్"లు మరియు "బ్రౌనీ"లు



వెచ్చించుము రకపు కెమెరాలు రూ. 3/4/- మొదలుకొనియున్నవి. ఉత్కృష్టమైన ఆధునిక కెమెరాలు రూ. 19/- మొదలుకొని రూ. 250 వరకు మార్కవి.

మీరు కోడక్ కెమెరాతో చిత్రములు తీయునప్పుడు మీ రెల్లప్పుడు జ్ఞాపకముంచుకొనదగు చిత్రములను మొదలు స్థిరపరచుడు. ఎన్నోండ్లైనప్పటికి ఆ చిత్రములను చూచినప్పుడెల్లా ఎక్కువ సంతోషము గలుగును. కొబట్టి మీరు తీసిన చిత్రముల నెల్ల చేర్చి ఒక చిత్రముల పుస్తకమును తయారు చేయుడు.

కోడక్ కెమెరాల విషయమై ఏ కోడక్ డీలరైనను అడుగుడు.

కోడక్ లిమిటెడ్,
(ఇంగ్లాండునందు స్థాపితము)
బొంబాయి, కలకత్తా,
లాహోరు, మద్రాసు

"కోడక్" తో మనోహరమైన చిత్రములను సులభముగా తీయవచ్చును

నేర్పరులైన పనివారు కావలెను

స్వానుభవము గల ఫిట్టర్లు, మెకానిక్కులు, మిల్లర్లు, డైస్కాపర్లు, పాటరన్ మేకర్లు, షీట్-మెటల్ పనివారినుండి దరఖాస్తులు కావలెను. ఇంగ్లీషు, డ్రాయింగు తెలిసినవారికి అధిక్యమివ్వబడును.

హిందూస్థాన్ యైర్‌క్రాఫ్టు లిమిటెడ్.,
బెంగుళూరు.

సత్వరాభివృద్ధిని!

గమనింపుడు ★ మంచి నిదర్శనము

ప్రజలు ఆదరణకు

1940 లో
రూ. 30 లక్షలు
★
1941 లో
రూపాయలు 50 లక్షలు
వైగా
★
జీవిత భీమా శాఖ
2-వ సంవత్సరము

రూబీ జనరల్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

చైర్మన్: బి. యం. బిర్లాగారు. హెడ్ ఆఫీసు: కలకత్తా.
మద్రాసు బ్రాంచి : 12, తంబుచెట్టి వీధి.
టెలిగ్రాం: 'RUBINSURE' పోస్టు బాక్సు 195. టెలిఫోన్ : 3581.
సబ్ ఆఫీసు:—"టవర్ బిల్డింగ్" నెగైటీ హోల్ రోడ్డు, కోయంబత్తూరు.

జీవితము :: అగ్ని :: మోటారు :: నావలు :: పనివారుల నష్టపరిహారం.

ఉచితము

కళ్ళు, కాంతి పోనటువంటి నూ స్టైర్లింగ్ న్యూగోల్డు యేజన్సీకై నేడే వ్రాసుకొని వెలకు రు 725 లు సంపాదించుకొనుడు. అది గీటురాతిపై నవరను బంగారంగ్గంవలె గీటు పడును, మంచి బంగారముతో కలియును. ఇది 20 వ శతాబ్దపుపరిశోధన. రు 30 ల విలువగల 2 జతల వెండిపోసులు, 2 జతల ఫ్యాన్సీగాజులు, 2 కొత్తరకపు ఉంగరములు, ఒక అందమైనపుతకము, 6 తులములు స్టైర్లింగ్ న్యూగోల్డు రు 5-8-0 కాంపిల్ వెలకు యివ్వబడును. నేడే వ్రాసుకొనుడు. లేపు ఆలస్యముకావచ్చును. కాంపిల్ సెట్టు రు నేడే వ్రాసుకొనుడు. ఏజన్సీమరతులు క్యాటలాగ్ ఉచితము. 3 (2-65

STERLING NEW GOLD COMPANY)
(A. P.) Gold P. B. 262 LAHORE.

వధువు కావలెను

విద్యావంతురాలు, ఉన్నతస్థితిలో వారిగల ప్రభుత్వోద్యోగములో నున్నవారును అగు ఆంధ్ర విశ్వబ్రాహ్మణ యువకునకు అదే కులమునకు చెంది ఎలుర్రగనుంపు, రూపవతియగు వధువు కావలెను. జాతకమును, ఫోటోయును పంపుడు తగిలిన అడ్డమును వ్రాయగోరెదము. బాక్సు నెం. 5/40 C/o ఆంధ్రపత్రిక, కంబుచెట్టివీధి, మద్రాసు.

కావలెను

నిరుద్యోగులు, తక్కువ ఆర్జనగల వారు స్వతంత్రముగా విశేష ధన మార్జించుటకు ఒక అణా పోస్టుబిళ్లతో వివరములకు వ్రాసుకొనుడు. Andhra Desa Advertising Bureau S. B. 38, M. G. M, Bezwada.

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 460 of 1941;

వాది:— తెల్లసుంటవలస శాపురస్తుడు అనుపపల్లె మునుసామి నాయుడు.

తెల్లసుంటవలస అనే చెన్నంపల్లి వడ్డెనుడిపెల కాపురస్తుడు 2 వ ప్రతివాది గంపవల్లవాడి కొ॥ గంప వీరప్ప 2 వ ప్రతివాది వగైరాల ప్రతివాదులు.

పై నెంబరులో సదరు 2వ ప్రతివాది వీరప్ప, ఇతనిఅన్న 1 కటో ప్రతివాది కంచివాడున్ను వాడికి 22-11-1929 అ॥ వ్రాయించియిచ్చి బాకీయుండే అడుమానపత్రం బాకీ రు 87-12-0 లను రాబట్టుటకై జారీచేసి 2 వ ప్రతివాది సమనులకుగాను 19-1-42 తేదీకి ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడియున్నది. వాయిదా ప్రకారం హాజరుకానంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

చిత్తూరు, 7-1-42. } E. చంగల్రావు, వాది అడ్వొకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
అసలు నెం. 994/1941

వాది:— తిడికమళ్ళ చం మ్మయ్య.

ప్రతివాదులు:-1 జవ్వాది వెంకట్రామయ్య, 2 ఆ సుబ్బమ్మ.

ప్రతివాదులకు తెలియచేయడమేమనగా, లావాదేవి ఖాతా తాలూకు రూ 185/- మీవల్ల రాబట్టుకొనవలె వాది యీదావా చేసినాడు. మీకు ఆక్షేపణలున్నయెడల 6-2-1942 తేదీ పగలు 11 గంటలకు మీరుగాని మీ వకీలుగాని కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల ప్రశ్నోత్తరములు వుత్తరవు చేయడమవును.

కనిగిరి 7-1-1942 } పి. గోపాలరావు, వాది వకీలు.

అమ్మకము

ది 18-2-42 న భూముల అమ్మకము నోటీసు

తిరుపతి జిల్లా మునసబు కోర్టు
సి. యస్. 302 ఆఫ్ 1932 మద్రాసు హైకోర్టు ఇ.పి. నెం. 107 ఆఫ్ 1941

వాది:—జి. చిన్నయ్యనాయుడు-ఫరం.

ప్రతివాది:—గొల్లపల్లి అబ్దుల్ ఖాదర్ సాహెబ్.

దిగువ వివరింపబడిన ప్రతివాది యొక్క భూములు 18-2-1942 తేదీన ఉదయం 10 గం॥ మొదలు సా॥ 5 గం॥ల వరకు తిరుపతిలో తిరుపతిజిల్లా మునసబు కోర్టుయెదుట యేలంలో అమ్మబడునని కోర్టువారి అనుమతిప్రకారము యిందుమూలముగా తెలియపరచడమైనది.

1 వ ఐటం: చిత్తూరుజిల్లా, దంద్రగిరి తాలూకా, పుతిలేనిసుంట అని పిల్వబడే పల్లపల్లిలోని భూములు. (1) నెం. 2-బి=యు 0.80 సెం. (2) నెం. 24-25=యు 1-56 సెం. (3) నెం. 40=యు 0-74 సెం. (4) నెం. 72 = యు 0-33 సెం. అన్నియు పల్లపుభూములే.

2 వ ఐటం: డిటోజిల్లా డిటోతాలూకా చెంగారెడ్డిపల్లెలోని భూములు: (1) పల్లం నెం. 336 = యు 1. (2) పల్లం నెం. 78=యు 0-92 సెం. (3) పల్లం నెం. 189 = యు 0-90 సెం. (4) పల్లం నెం. 262-277=యు 0-16 సెం. యు 1-8 సెం.=యు 1-24 సెం. (5) పల్లం నెం. 294-ఎ=యు 1.

3 వ ఐటం: డిటోజిల్లా డిటోతాలూకా మామండూరిగ్రామంలోని భూములు: (1) మెరక నెం. 83/1 = యు 0-80 సెం. (2) పల్లం నెం. 150/2 = యు 0-6 సెం. (3) పల్లం నెం. 154=యు 1-3 సెం. (4) పల్లం నెం. 166 = యు 0-65 సెం. (5) పల్లం నెం. 167 = యు 0-78 సెం. (6) పల్లం నెం. 174/3= యు 0-55 సెం. (7) పల్లం నెం. 179/1 = యు 1-15 సెం. (8) పల్లం నెం. 214/5 = యు 0-53 సెం. (9) పల్లం నెం. 220/1 = యు 0-16 సెం. (10) పల్లం నెం. 220/2 = యు 0-21 సెం. (11) పల్లం నెం. 238 = యు 1-5 సెం (12) పల్లం నెం. 289=యు 1-8 సెం. (13) పల్లం నెం. 255 = యు 1-24 సెం. (14) పల్లం నెం. 258/2=యు 0-14 సెం. (15) పల్లం నెం. 261/3 = యు 0-32 సెం. (16) పల్లం నెం. 266=యు 0-65 సెం. (17) పల్లం నెం. 273=యు 1-52 సెం. (18) పల్లం నెం. 275=యు 0-24 సెం. (19) పల్లం నెం. 276 = యు 8-15 సెం. (20) పల్లం నెం. 277 = యు 1-50 సెం.

తిరుపతి 5-1-42 } M. M. వెంకటాచారియర్, బి. ఎ., వాదితరపు ప్లీడరు.

ఉక్కు మరియు



నేడు, వ్యాఖ్యానము లేక విచారణ లేకుండ దేవి మనము దినబత్తెపు సరకులను తీసుకొనుచుంటిమి. ఆహారము యెల్లప్పుడును, లెట్టి సమయమందైనను కొరకుటనే అది పరిపాటైనది. ఇంకను యీపరిశ్రమలో ముఖ్యావశ్యకమైనదిగా ఉక్కు పుపయోగపడనిచో, యీముఖ్యమైన సరకులసట్టియి ఎంత అనిశ్చయమో. పాలనువద్దనుంచి, ఫ్యాక్టరీ వరకు ఆపరిశ్రమలో ఉక్కు మనుష్యునకు తోడ్పడుచున్నది. విశాలమయిన పొలములలోని పైరును పుక్కుముక్కలు కోసి, ఆ పిలు పైన ధాన్యమును పూరుచేసి దానిని ధాన్యపు కొట్టుకు, మిల్లులకు పోగుకపోవును. ధాన్యమునుపిసిరిపిండిచేసి పుభ్రంచేయుచున్నప్పుడు దాని గానమును వినుడు. ఈపిండి ఇతర పదార్థములతో కలిపి, ప్రతిదినము మనము భుజించు, గోదుమవన్నెగానుండు రొట్టెనుకొల్చు పుక్కుపొయ్యిల కాంతిని చూడుడు. మన నిత్యజీవనములలో రొట్టె నిశ్చయముగా, పుక్కుయొక్క అవశ్యకతను తెల్పుచున్నది.

TATA and SCOB
తాతా అండ్ స్కోబ్
ఉక్కు మిక్కిలి పోడిమిగలదైనది.
దేశీయజీవనములో ముఖ్యమైనది.
తాతా వరక్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ మరియు ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రచురింపబడినది.

T. N. 1612. V

ఎడింబరో

సుందరమైన పట్టణము

ఇప్పుడది సుందరమైన రెండు గొప్ప నావలగు

హెచ్. యం. యస్. ప్రిన్సు ఆఫ్ వేల్సు
హెచ్. యం. యస్. రిపల్సు

యొక్క కొరంతను దీర్చిన ఘనత సంపాదించినది.

మనకు ఇంకను

హెచ్చుగా నావలు
మనుష్యులు
ధనము

కావలెను.

మీరు తోడ్పడగలరా? తోడ్పడుదురా?

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి చుక్కలను నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్షస్సుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రూ. 2-8-0 పోస్టేజితో. కేటలాగు వుచితము. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం, తూ॥గో॥

వేలం నోటీసు

దిగువ ఆస్పత్రులకు 1-4-42 తేదీనుంచి 31-3-43 తేదీవరకు కావలసిన ఆహారపదార్థములు, యితర ఆస్పత్రి వస్తువులు సరఫరాచేయు నిమిత్తము తా॥ 27-1-1942 తేదీ మంగళవారం ఉదయం 10-30 గం॥లకు మద్రాసు, గవర్నమెంటు జనరల్ ఆస్పత్రిలో సిటీస్టేట్ ఆస్పత్రులకును, యితర వూళ్లలో సదరు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రులలోను బహిరంగముగా వేలం చేయబడును. ఇతర వివరములకు అగు ఆస్పత్రుల సూపరింటెండెంట్లనుండి తెలిసికొనవచ్చును.

1. గవర్నమెంటు జనరల్ ఆస్పత్రి, మద్రాసు
2. ,, స్టాన్లీ ఆస్పత్రి, మద్రాసు
3. ,, అంటాలోమిక్ ఆస్పత్రి, మద్రాసు
4. ,, స్త్రీలు, బిడ్డల ఆస్పత్రి, మద్రాసు
5. ,, మెంటల్ ఆస్పత్రి, మద్రాసు
6. కింగ్ జార్జి ఆస్పత్రి, విశాఖపట్టణం
7. రాజామిరాసుదార్ జిల్లా హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి, తంజావూరు.

కూలివారు కావలెను

కనిగిరి-రాయిని త్రవ్వుటకు రెండు వేలుమంది కూలివారు కావలెను. రోజు కూలి 8 అణాలు. పనికి గడ్డపలుసు, పార, ముట్టె పట్టు వుండవలెను. పనిచేయు స్థలము: నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేటకు తూర్పు 7 మైళ్లలో అటుకానితిప్ప గ్రామము.

డాక్టరు అమృతం కోలయ్యనాయుడు.

వసంతకుసుమాకరము

రసాయనముప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

ఆఖరు 5 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
7-1-42 బుధవారం
మొదలు
ప్రతిభావారి అపూర్వ విచిత్రచిత్రం
పార్వతీ కళ్యాణము
తెలుగు టాకీ
శాంతిసుందరి, జి. రాధాకృష్ణయ్యగారు, జి. శేషాచలంగారు, యస్. వెంకటగిరి.
ఇందుతో ప్రస్తుతము జరుగు యుద్ధకేలుపూడా తెలుగుతో ప్రదర్శించబడును.

వ్రణవజ్రలేపము 4.

క్షయ, మధుమేహ, దద్దు, కఫము మొ॥ వాటిని లండించి రక్తశుద్ధిని చ్చును. తు॥ 20 గ్రా॥ రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

సుప్రసిద్ధ
ఉన్మాద వైద్యాలయము
స్థాపితము: 1753 సం॥రం
పెనికేరు, ఆలమూరుపోస్టు, తూ॥గో॥జి॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులైనను అతిపైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుచున్నాము. కేట్లాగు ఉచితము. వెలకోజులకు మందు చార్జీ రు 8-0-0 లు పోస్టుఖర్చులు వేరు.
అంగర పాపాచార్యులు బ్రదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు.
ప్రాంచీలు:
కోట రామచంద్రపురం, కందులపాలెం, ఏలూరు.

గంటల పంచాంగం

శ్రీ వ్యయ నం॥ పుష్య బ॥ సప్తమి 1942 సం॥ జనవరి 9 శుక్రవారం
సూ॥ ఉ॥ గం॥ 8-51 సూ॥ అస్త॥ రా॥ 8-11 వర్జ్యం ప॥ 12-18 మొ॥ 1 51 తు॥.
బ॥ అష్టమి జనవరి 10 శనివారం
శ్రీ॥ అ॥ సా॥ 7-6 చిత్త॥ రా॥ 1 9 వర్జ్యం ప॥ 10 55 మొ॥ 12-25 తు॥.

ఆంధ్రపత్రిక

1942 సం॥ జనవరి 8-వ తేది
గురువారము

యుద్ధప్రాంతాలలో భారతీయులు

జపాను యుద్ధము ప్రారంభమైనప్పటినుండియు, బర్మా, మలయా మొదలగు తూర్పు దేశములయందలి భారతీయుల స్థితినిగురించి ఈ దేశమున ప్రజలు చాల ఆందోళనపడుచుండిరి. ఆ దేశములకు పోయియున్న ప్రజలలో అత్యధికభాగము చెన్నరాష్ట్రీయులు. అందుచే, వారియోగక్షేమముల గురించి ఇచటిప్రజ లెక్కువ ఆతురత జెందుచుండుట సహజము. ఇట్టిపరిస్థితులలో రాష్ట్రీయప్రభుత్వమువారు స్వయముగ పూనుకొని భారతప్రభుత్వముద్వారానో, సరాసరి ఆయా ప్రాంతములందలి అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపియో అచటి సంగతుల దెలిసికొని, ఇచటి ప్రజల అలజడిని తొలగించుటకు ప్రయత్నింపవలసినది. కాని అధికారులయందిప్పటికిని అట్టి చొరవ మెద్దియు గన్పించకుండుట ఆశ్చర్యకరము.

బర్మాయందలి భారతప్రభుత్వ ప్రతినిధి యగు హచిన్సుగారు నిన్న గావించినప్రకటనగాని, భారతప్రభుత్వ కార్యదర్శి యగు జి. ఎస్. బాజ్‌మన్‌గారు పత్రికా ప్రతినిధులతో సంభాషించుచు దెలిపిన విషయములు గాని, ప్రజల ఆందోళనను ఏ మాత్రమును తొలగింపజాలవు. రంగూను మొదలగు బర్మాలేవులపై శత్రులు విమానదాడులు ప్రారంభించినపుడు, తగు రక్షణసౌకర్యములు గాని, స్వదేశమునకు మరలి వచ్చుటకు ఓడ సౌకర్యములు గాని లేకపోవుటచే, అచటి భారతీయులలో చాలమంది, కాలినడకను ఉత్తరబర్మామీదుగ స్వదేశమునకు ప్రయాణము సాగించిరి. కాని, అచటి దుర్గమారణ్యములగుండ సురక్షితమగు మార్గ మెద్దియును లేకపోవుటచే, ఆ మార్గమున ప్రయాణమైనవారిని అచ్చటచ్చట మజలీబయందు నిలిపి, నడుపాయమును బట్టి, ఓడలమీద వారిని స్వదేశమును చేర్చునటుల అధికారు లపుడు సూచించియుండిరి. కాని, కొలదిరోజులలోనే బర్మాప్రభుత్వమువారు, రంగూనునుండి బయలుదేరు నౌకలలో, కడపటి తరగతియందు స్త్రీలును వృద్ధులును మాత్రమే ప్రయాణ మొనర్పవచ్చుననియు వారి రక్షణార్థము వెంట జనవాసినవారిని దప్ప ఇతర పురుషులను ఎక్కించుకొనరాదనియు నిషేధించుచు వుత్తరువు గావించిరి. దానికి గూడ, భారతప్రభుత్వపు ఏజెంటగు హచిన్సుగారి పురమున "మరల దెలుపబడువరకును బర్మాను భారతీయులు నడలిపోవుటకు అనుమతిపత్రములు లొసగబడ" నని ప్రకటించిరి. కాని అదృష్టవశమును, బర్మాప్రభుత్వము వారి పురుషులపై నిషేధమును రద్దుచేసి, ఇక మీద రంగూనునుండి భారతదేశపు నేవులకు బయలుదేరు నౌకలు సౌకలనరకును, చివరితరగతి ప్రయాణికులలో నూటికి 70 వంతులు స్త్రీలకును, పిల్లలకును ప్రత్యేకించిరి. దీనివలన, సాధ్యమగు నంతమంది రంగూనునుండి వచ్చివేయుటకు వీలగునని నమ్మెదము. ఈ సందర్భమున భారతప్రభుత్వమువారివైఖరి సురింతవిస్మయము గలిగించుచున్నది. దూరప్రాచ్యమున సంగ్రామము సంభవించునను విషయము భారతప్రభుత్వమునకు దెలియనిదిగాదు. భారతీయు లధికసంఖ్యాకులుగ నున్నమలయా, సయాము ప్రాంతములు యుద్ధరంగము లగునను విషయము గూడ వారికి దెలిసియే యుండవలెను. బ్రిటిషు ప్రభుత్వమును అమెరికాయునుగూడ శత్రుభయము గల ప్రాంతములనుండి తమ దేశీయులను మరలి రావలసిన దని యెంతయో ముందుగనే హెచ్చరించియుండెను. అందుకు ప్రత్యేకముగ నౌకలను పంపి తమ పౌరులను స్వదేశములకు దెచ్చుకొనినవి. అటులనే, బర్మా, మలయా, సయాము, ప్రాంతములయందలి భారతీయులగూడ ముందుగ హెచ్చరించుటయు, కావలసిన నౌకల నంపి వారిని సురక్షితముగ దెచ్చుకొనుటయు, భారతప్రభుత్వమువారి ధర్మము గాదా? సకాలమున నట్టిప్రయత్నములనేమాత్రమైన చేసియుండిరా? పాంగుహే, హాంకాంగు, సయాములయందలి ఆంగ్లేయ పౌరుల రక్షణ బ్రిటిషు ప్రభుత్వమున కెంత ముఖ్యమో, సయాము, మలయా, బర్మాలయందలి భారతీయుల రక్షణ భారతప్రభుత్వమున కంతముఖ్యముగ నుండవలదా? రంగూను, మోల్మెను ప్రాంతములు శత్రువిమానదాడులకు గురియగుచున్న యీ సమయమున వైస, తిరిగి రాదలచిన భారతీయుల దెచ్చుటకు తగినన్ని నౌకలను సమకూర్చి యుండదా?

బాజ్‌మన్‌గారి సందర్భమున భారతీయులను ఖాళీ చేసి తెచ్చుట అవసరమగునో--అందుకు అవసరమగు నౌకల సమకూర్చుటకు చేయబడు విన్నపము సానుభూతితో కలోచింపబడును. కాని అట్టిసమయ యుద్ధావశ్యకతలనుబట్టి పరిమితమై యుండును." అని నుడివిరి. యుద్ధప్రాంతములందలి భారతీయుల సురక్షితముగ స్వదేశమునకు దెచ్చుకొను పని యుద్ధావశ్యకతలకంటె భిన్నమైనదని యుతకు వైనదియు భావింపరాదు. బర్మావైపున ఇంకను తగినంతసావకాశము గలదు. ప్రభుత్వమువారు తలపెట్టుదో పెనాంగు నందు జరిగిన సంఘటనలు బర్మా యందుగూడ జరుగకుండ చేసుకొనవచ్చును.

"యుద్ధప్రాంతముల నుండి ప్రజల ఖాళీ చేయించుటట్లు, జాతివిభేదము గాని మరి ఇతర విచక్షణలు గాని గావింపకుండుటకు సకల ప్రయత్నములును గావింపబడు"నని బాజ్‌మన్‌గారు వాగ్దాన మొసగి యుండుట సంతోషదాయకము. కనుక, ఈ సమయమున యుద్ధప్రాంతములయందు స్వదేశమునకు మరలిరాగోరు భారతీయులకు నౌకాసౌకర్యముల నొసగుటయందు ప్రభుత్వమువారు వెంటనే ప్రయత్నలోపమును గావింపరని ఆశించెదము.

దూరప్రాచ్యమునందలి భారతీయులు

యోగక్షేమముల తెలిసికొనుట కేర్పాటులు

భారతదేశమునకు రప్పించుటనుగూర్చి ఆలోచింతురు

ఖండాంతర భారతీయశాఖ కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 7:—

దూరప్రాచ్యమునందు శత్రు దాడులకు గురియైనట్టియు, శత్రువులచే నాక్రమింపబడినట్టి ప్రాంతములనుండి సంగతులు తెలిసికొనుటకు ప్రభుత్వమువారు చేయదలచుచున్న యేర్పాటులను ఖండాంతర భారతీయశాఖ కార్యదర్శి జి. ఎస్. బాజ్‌మెనుగారు నేడు పత్రికా ప్రతినిధులసభలో వివరించి చెప్పిరి. బర్మాయందలి భారతీయులవిషయమై తెలిసినవిషయములను సంగ్రహముగా ప్రభుత్వమువారు త్వరలో ప్రకటింతురని ఆయన చెప్పెను. బాజ్‌మెనుగారు ఈ క్రిందివిషయములు తెలియజేసిరి:—

బర్మానుండి వచ్చినవార్తలలో రెండు విషయములు సంతృప్తి కలిగించుచున్నవి. (1) విమానదాడులలో యిప్పులేకుండబోయిన భారతీయులకు, పనులు లేకుండబోయిన వారికి, కష్టస్థితిలో రంగూను వదలివెళ్లవలసి వచ్చినవారికి బర్మాప్రజల చాల సహాయము చేసిరి. బర్మాప్రజల దయ చాల ప్రశంసింపదగియున్నది. బర్మానుండి వ్యక్తులు వ్రాసిన ఉత్తరములద్వారాను, రంగూనువదలి ఇండియా ఏజంటుద్వారాను ఈమాట ధ్రువపడెను. రంగూనులో మన ఏజంటు బాంబులవల్ల నష్టపడినవారులకు వెళ్లి స్వయముగా స్థితిగతులు చూచెను. ప్రజాహితకాములను భారతీయులుగూడ నష్టపడిన భారతీయులకు చాల సహాయము చేయుచున్నట్లు ఆయన కనుగొనెను. రెండవది, విమానదాడులవల్ల నష్టపడినవారికి, కష్టములోనున్న యితర ప్రజలకు విచక్షణ చేయబడలేదు.

సంగతులు తెలిసికొను విధము

మూడు నైసర్గికప్రాంతములనుండి మనము సంగతులు తెలిసికొనవలసి యున్నవి. (1) వైనీసు ప్రాంతము. దీనిలో పాంఘ్, హాంకాంగు చేరియున్నవి. (2) ఫిలిప్పయినులు, బోర్నియో, డచ్చి ఈస్టిండీసు. (3) మలయా బర్మా

బర్మాలో ఇండియా ఏజంటు కలదు. ఇతడు ఇండియా ప్రభుత్వమువారి ఖండాంతర భారతీయశాఖకు లోబడియున్నాడు. మలయాయందలి భారతదేశ ఏజంటు జపానువారు రాదేశముపై దాడిచేకలటకు కొంచెముకాలము పూర్వము ఆదేశమునుండి వెడలిపోయినమాట వాస్తవమే. కాని అతనికి సహాయపడు దేశములోనున్నాడు అతనికి కార్యాలయము, కోలాలంపూరులో నున్నట్లు తెలిసినది. కోలాలంపూరునుండి ప్రజలను పంపివేయవలసివచ్చునో అతడు బహుశః సింగపూరు వెళ్లవచ్చును.

బర్మాలో మన ఏజంటునుండి ఖండాంతర భారతీయశాఖకు తరుచుగా వర్తమానము వచ్చుచునేయున్నది. కాని సంగతులను యిప్పటికంటే తెలిసికొనుటకుగాను రెండు మూడు రోజుల లోపల యీ యిద్దరు ఏజంట్లు తంతిమూలకముగా నివేదికలు పంపవలెనని కోరబడిరి. మరియు, ఆయా దేశములలో నితరభాగములకు, ఆదేశములనుండి వెలుపలికి పంపుట కెట్టియేర్పాటులు జరిగెను, ప్రజల సహాయమున కెట్టి యేర్పాటులు జరిగెను- అను విషయములను తెలుపవలసినదనిగూడ ఈ యిద్దరు ఏజంట్లను కోరితిమి.

ఫిలిప్పైనులు, డచ్చిఈస్టిండీసు, బోర్నియోలలో భారతీయుల విషయమై తెలుపవలసినదని విదేశాంగ వ్యవహారముల శాఖవారు అచ్చటి బ్రిటిష్‌ప్రభుత్వ ఏజంట్లకు తెలియజేసిరి. ఈ విదేశాంగ వ్యవహారముల శాఖకు నేను రోజూవెళ్లి స్థితిగతులు కనుగొనుచున్నాను.

పాంఘే, హాంకాంగుల భారతీయులవిషయమై కనుగొనుటకు ప్రయత్నించుచున్నాము. రెడ్‌క్రాసువారిద్వారాగూడ మనకు సంగతులు తెలియవచ్చుకలదు. రెడ్‌క్రాసుకమిషనరు జెనరల్ మోబర్లీగారితో నేను ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నాను. మరియు జనరల్ మోబర్లీగారు లండనుకును అమెరికన్ రెడ్‌క్రాసువారికిని యెప్పటిసంగతు లప్పుడు తెలుపుచుండిరి. చీనా, మలయా, ఇండో-చీనాలోని ఆక్రమిత ప్రదేశములలో అంతర్జాతీయ సంస్థగూడ ఒకటి యేర్పడవచ్చును. ఇట్టి సంస్థ చాల ప్రయోజనకారిగా నుండును. ఈ సంస్థను ప్రారంభించుటకై సర్వయత్నములు జరుగుచున్నవి కాని యిది యేర్పడుటకు చాల కాలము పట్టును.

జనులను పంపివేయుట

ఇంక ప్రజలను దేశమునుండి పంపివేయు విషయము ఆలోచింపవలసియున్నది. బర్మా మలయాల పాటకపు జనమును పంపివేయు సమస్య అసలు ఉత్పన్నమే కాదు. ఎందుకనగా, బర్మాలేక మలయాలోముఖ్యముగా మలయాలో 7, 8 లక్షల పాటకపు జనము కలదు. వీరి క్షేమమునకు యెట్టి యేర్పాటులు చేసిరో కనుగొనుట మాత్రము సాధ్యమగును. ప్రజలను బహు సంఖ్యాకులుగ పంపివేయుట ఉచితమా, అవసరమా, సాధ్యమా అను విషయమును ఆయా ప్రభుత్వములవారు నిర్ణయింపదగి యున్నది. జనమును పంపుటకు ఓడలుకోరుచో ఈకోర్కె సానుభూతితో విచారించెదము. యుద్ధావసరములనుబట్టి ప్రజలను పంపుటకు యెక్కువ ఓడలులభింపవని చేరుగా చెప్పనవసరములేదు.

ఈ స్థలములలోని భారతీయులవిషయమై క్రమముగా సంగ్రహవార్తలను ప్రజల ఉపయోగార్థము నాశాఖవారు ప్రకటింతురు.

విదేశములలో పౌరసత్వపు హక్కులు కావలెనని శాంతిసమయమున గగ్గోలుపెట్టుచుండు భారతీయులు యుద్ధసమయములో తమ పౌరసత్వబాధ్యతలను వదలిపెట్టి దేశమునుండి వెళ్లిపోజూచుచున్నారని కొందరు విమర్శ చేయుచున్నారు. కాని ఈ మాటలలో యెక్కువసారము లేదు. స్త్రీలు, పిల్లలు, దుర్బలుల విషయమై ఈ విమర్శ వర్తింపదని చేరుగా చెప్పనవసరములేదు. బ్రిటనునుండి గూడ యిట్టివారిని పంపివేసియుండిరి. కనుక నిట్టివారిని పంపుచో పౌరసత్వబాధ్యతలను వదలివెళ్లుచున్నారని అనుటకు వీలులేదు.

పత్రికాప్రతినిధులు కొన్ని అంశములను సూచించి, అందుపై ప్రభుత్వమువారు సంగతులు తెలుపుచో ప్రజలు సంతసింతురని చెప్పిరి. (అ. ప్రె.)

కాంగ్రెసు కోరికలు

టైమ్సుపత్రికలో ప్రముఖుని వ్యాసం

లండను, జనవరి 8:—

ఇదివరలో ఇండియాయందు ప్రభుత్వకార్యదర్శిగా వ్యవహరించియుండిన సర్ హెన్రీ పార్సుగారు లండను టైమ్సుపత్రికలో యీ క్రిందిరీతిగా వ్రాసిరి.

కాంగ్రెసు ప్రముఖులు అహింసాదీక్షను కొంత వర్జించి శాసనసభలలోనికి వచ్చుటకు పూనుకొనడం సంతోషదాయకం.

ఇకముందు జరుగవలసిన కర్తవ్యమేమిటో బ్రిటిష్‌వారే నిర్ణయించవలెనని కాంగ్రెసువర్గ కోరింది. భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం వెంటనే యిస్తేనే తప్ప, స్వతంత్రభారత దేశం అయితేనేతప్ప భారతదేశరక్షణకు భారతీయులు పూనుకొనజాలరని అన్నారు.

కాని మహమ్మదీయులు యీ వాదనను అంగీకరించడంలేదు. కాంగ్రెసువారి కోరికలకు బ్రిటిష్‌వారు శిరసావహించడం వారు ఒప్పుకొనుటలేదు. భారతదేశాన్ని రెండు భాగాలుగా విభజించాలని వారు కోరుతున్నారు. ఇది కాంగ్రెసు ధోరణికి విరుద్ధంగా ఉంది. యెవరికోరికలను ఈడేర్చవలెనో బ్రిటిష్ వారికి బోధపడుటలేదు. అయినా, యీ యుద్ధ సమయంలోనే, భారత దేశ భవిష్య రాజ్యాంగ విధానమును నిర్ణయించవలెనని కోరడం ప్రస్తుతం క్షేమకరంకాగు. అని లండను టైమ్సుపత్రిక హెచ్చరించియున్నది.

నెహ్రూగారి జవాబు

నాకు అత్యధికమైన ఆశాభంగమును కలిగించింది

న్యూస్‌క్రానికలులో వెల్సుగారి లేఖ

లండను; జనవరి 7:—

హెచ్. జి. వెల్సుగారికిన్ని పండిత జవహరలాలు నెహ్రూగారికిన్ని లండను న్యూసుక్రానికలు పత్రిక ద్వారా పుత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూవున్నాయి. బ్రిటిషు సామ్రాజ్యమునకు ఆ పేరు తీసేసి మరోపేరు పెట్టినా కూడా యీ సామ్రాజ్యంలో యేచిన్నదైన స్థానమును భారతీయులు యెన్నటికీ కూడా అంగీకరించరు". అని నెహ్రూగారు కడపటి లేఖలో వ్రాశారు.

దీనిని గురించి వెల్లుగారిప్పుడు మళ్లీ యీ పత్రికకు యీలాగు వ్రాశారు.

నేను యిటీవల వ్రాసినలేఖకు జవాబు అయ్యే లేఖను నెహ్రూగారు వ్రాశారు. దానివల్ల నా కత్యధికమైన ఆశాభంగం కలుగదని నేను ఒప్పుకోకతప్పదు. ప్రపంచంలో స్వాతంత్ర్యంగల పౌరులలో వకడు మరివకనికి వ్రాసే రీతిగానే నేను నెహ్రూగారికి వ్రాశాను. నెహ్రూగారు నా లేఖలోని విషయములను సరిగా జవాబియ్యకుండా స్థిరాభిప్రాయాలు లేని రాజకీయ నాయకుని రీతిగా నాకు జవాబు వ్రాశారు. నేను దాపరికం లేకుండా వ్రాస్తున్నందుకు నెహ్రూగారు నన్ను క్షమించవలెను. "నా లేఖలలో సామ్రాజ్యవాద స్టేటరును మీరు అంగీకరించవలెను అనే అర్థంగల మాటలేవి? నేనాలాగు వ్రాశానని కల్పించడంలో వున్న మానసిక నిర్మలత్వం యెటువంటిది?" భారతప్రజలు అనేవాక్యమునకు నిర్వచనంచేయడానికి అంతర్గత యోగ్యతగాని, బహిర్గతపరిమితులుగాని లేవు అని నెహ్రూగారే యిదివరకు అంగీకరించారు. వాటినే నేనదహరించాను. తాళాలాగు అంగీకరించలేదని నెహ్రూగారిప్పుడు వ్రాశారు. దీనికి నెహ్రూగారెందుకు జవాబియ్యగూడదు. ఇండియాను యేకదేశంగా చెయ్యడానికి బ్రిటిషు దొరతనంవారు ఇండియాలో వున్న కోట్లకొలది ప్రజలలో ప్రతివ్యక్తిని భారతవిజ్ఞానమును నలగగొట్టడం బ్రిటిషువారి కర్తవ్యము" అని నెహ్రూగారెందుకు కల్పించవలెను? తన పార్టీవారిలో తానేది చెప్పినా కూడా మిక్కిలి మెచ్చుగా నమ్మే స్వభావంగల సహకారులకు యీవిషయాలెందుకు తెలియజేయవలెను? ఏలాగైతేనేమి యిప్పుడు నెహ్రూగారికి వాగ్బంధనం తొలిగింది. నెహ్రూగారినిశ్చితాభిప్రాయాలు మనకిపుడు బాగా తెలిశాయి, నేనడిగినప్పట్టమైనప్రశ్నలలో వకదానికికూడా నెహ్రూగారు సూటుగా జవాబు చెప్పలేదు ఈ పద్ధతి వల్లచివరకు యేమి ఫలితం కలుగుతుంది అనే అంశంతో నాకేమీ సంబంధం లేదు.

బర్మారోడ్డు రక్షణ

అస్సాం ప్రభుత్వపు ఏర్పాటు

షిల్లాంగు, జనవరి 8:—

బర్మారోడు రక్షణ నిమిత్తమై అస్సాం ప్రభుత్వపు పబ్లికువర్క్సుశాఖవారు తాత్కాలికంగా కొంతడబ్బుండని మణిపూరు సంస్థానంలో ఎచ్చటకో నుకామముగా ఉంచియున్నారు.

రంగూనునుండి తిరిగివచ్చిన ప్రయాణికులు

చిట్టగాంగ్, జనవరి 6:—

బర్మానుండి సుమారు 1150 మంది జనులు వారిలో 500 మంది స్త్రీలు డిశంబరు 30 వ తేదీని రంగూనునుండి బయల్దేరిన స్టీమరులో యిక్కటికి వచ్చిరి. రంగూనునుండి వచ్చిన ప్రయాణికులలో చాలామంది స్త్రీలు పిల్లలు కలరు.

బర్మానుండి ఇండియాను కాలినడకను వస్తూయుండిన కొందరు జనులు నూర్గురును క్యాకక్కు, అక్యాబ్‌లందు యీస్టీమరు ఎక్కిరి. రేవుపండి చిట్టగాంగ్ స్టేషనువరకు యీ ప్రయాణికులు ఒక ప్రత్యేకరైలులో పంపబడిరి (అ. ప్రె.)

తాయిలాండులో క్రొత్త ఉద్యమం

బ్రిటనుపట్ల అనుకూల్యం

సింగపూరు, జనవరి 8:—

తాయిలాండువాసులు బ్రిటనుకు తోడ్పడవలెనని తాయిలాండులో ప్రచారము బయలుదేరినది. ఇటువంటి కరపత్రములను విరివిగా పంచిపెట్టుచున్నారు. ఈ కరపత్రములను పాటించరాదని జపానున కణాయున్న ప్రస్తుత తాయిప్రభుత్వం రేడియో ద్వారా ప్రకటించినది.

మిత్రవాదుల విజ్ఞాపన

లండను టైమ్సు వాఖ్య

లండను, జనవరి 8:—

లండను టైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:- 'భారతదేశంలోని 13 గురు మిత్రవాదులాక విజ్ఞాపన ప్రచురించియున్నారు. వీరిశోకలు భారతీయులందరి కోరికలను తెలియజేయుచున్నవని భావించవచ్చును. ఈ అవకాశమును పురస్కరించుకొని పరస్పర అవిశ్వాసములను తొలగించుటకు బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు తప్పకుండ ప్రయత్నించవలెను. భారతదేశానికి అధినివేశప్రతిపత్తి అనేది ఒక చట్టమును శాసించుటవల్ల ఏర్పడుటలు దు. భారతదేశపు సైనికశాఖాధికారితో సమాన భారతీయులకే ఒప్పచెప్పి స్వపరిపాలనాధికారము భారతీయుల కీవ్వడం బ్రిటిషువారి సంకల్పంగానున్నది. భవిష్యద్రాజ్యాంగ విధాన మేవిధంగా ఉండవలెననే విషయం భారతీయులలోనే అభిప్రాయములు కలవడంలేదు. రాష్ట్రాలలోనుకేంద్రప్రభుత్వంలోను భారతీయులే ఎక్కువ బాధ్యతరహించి పనిచేయుటవల్ల క్రమేణ స్వపరిపాలనాధికారం పూర్తిగా ఏర్పడగలదు. ఇప్పుడు నిర్ణయించవలసినది రాజ్యాంగ విధానము కాదు. జపాను దండయాత్రను ఎదరించవలసిన భారతీయులకు బ్రిటిషువారికి అన్యోన్య వ్యవహార సామరస్యమార్గమును నిర్ణయించవలసియున్నది. వచ్చే సంవత్సరము భారతీయులకు యెక్కువ బాధ్యతలను ఒప్పచెప్పే విషయంలోను ఇంగ్లాండుకు ఇండియాకు పరస్పర సహకారము వృద్ధిచేయు విషయంలోను తగిన సాధనోపాయమును నిర్ణయించవలసియుంటుంది.

* * * *

లండను స్కాట్సుమను పత్రిక విమర్శ

లండను, జనవరి 7:—

బార్డోలీ తీర్మానమును గురించి లండను స్కాట్సుమను పత్రిక యీలాగు వ్రాసింది:- కాంగ్రెసు విమానానికి గాంధిమహాత్ముడిదివరకు వైమానికుడు (పైలటు)గ వున్నాడు. ఇప్పుడు కాంగ్రెసు యీ పైలటును పదలిపెట్టింది. మహాత్ముని సంపూర్ణ అహింసాసిద్ధాంతమును కూడా కాంగ్రెసు వదిలివేసినట్లే వుంది. ఇండియాలో స్వపరిపాలనం యేర్పడవలెనని యిప్పుడు కూడా కాంగ్రెసు కోరుతూనే వుంది. రాజప్రతినిధి లినులితుగోప్రభువు యిప్పుడు కూడా 8-8-1940 ప్రకటనమీదనే ఆధారపడివుండనియెడల రాజప్రతినిధితో రాయబారములను జరపడానికి తాను సిద్ధంగా వున్నానని కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబ్దుల్‌కలాం ఆజదుగారు చెబుతున్నారు.

రాజప్రతినిధి ఆగస్టు ప్రకటనను వదలివేయగూడదు- అని వెంటనే భారత ముస్లిం లీగు అధ్యక్షుడు ప్రకటించాడు. భారత జాతీయ జీవనంలో ముస్లిములసంఖ్య చాలా అధికంగావుంది. ముస్లిములీగుకు భారత ముస్లిములందరు తోడ్పడుచున్నందున దానికి బలం కూడా చాలా హెచ్చుగానేవుంది. కాంగ్రెసువా లెటువంటి ప్రభుత్వమును ఇండియాలో యేర్పరచవలెనని కోరుతున్నారో అటువంటి ప్రభుత్వము నేర్పరచడానికి కాంగ్రెసు వారికధికారంలేదని ముస్లిం లీగు అధ్యక్షుడు అన్నారు. ప్రకటించారు. "పాకిస్తానకు భంగకరమైన సూచనలలో దేనిని దొరతనం వారంగీకరించినా వారు తమ వాగ్దానమును పూర్తిగా భంగపరచినవారవుతారు" అని కూడా జిన్నాగారు వ్రాశారు. జిన్నాగారీలాగు వ్రాయడాని కేమీ ఆధారంలేదు. ఇండియాలో పాకిస్తానును యేర్పరచకపోతారని దొరతనంవారెన్నడూ యేకీభావాన్ని వ్యక్తంచేసి వుండలేదు.

సర్ తేజబహదూరు సప్రూగారు మొదలైన భారతనాయకులు చాలామంది ఇప్పుడే చర్చిలుగారికి వ్రాశారు. ఇండియాలో మంత్రివర్గాలు లండనులో పార్లమెంటుకేగాని యిండియాలో శాసనసభలకు బాధ్యంగా వుండనూడదని యిటుపైని బ్రిటను దొరతనంవారు పట్టుబట్టడానికి వీలేదు. గనుక సప్రూ పార్టీవారి సూచనలు కూడా ముస్లిములీగువారికి సంతృప్తికరంగా వుండజాలవు. కాంగ్రెసువారు సంపూర్ణస్వాతంత్ర్యమునకు తప్ప మరి దేనికి అంగీకరించరు గనుక సప్రూ పార్టీవారి సూచనలు కాంగ్రెసువారికి కూడా సంతృప్తికరంగా వుండజాలవు. ఇండియాలోనున్న పార్టీలవారు కూడా అంగీకరించదగిన రాజ్యాంగ విధానమును భారత రాజకీయ నాయకులు సిద్ధపరచజాలకుండా వున్నారు గాని బ్రిటను దొరతనంవారిపైని నిందలను మోపడంలో మాత్రం వీరందరూ కూడా ఆరంభాలే. తాము సిద్ధపరుపజాలక పోయిన రాజ్యాంగ విధానమును బ్రిటను దొరతనంవారు సిద్ధపరచవలెనని వీరు కోరడంలో యేమి న్యాయంవుంది? "భారతీయులలో యెన్ని అభిప్రాయ భేదాలు వున్నప్పటికి ప్రస్తుతస్థితిలో బ్రిటను దొరతనంవారే పూనుకోవలెను" అని సర్ సీతారామరాజుగారు వ్రాశారు.

స్వాతంత్ర్య రక్షణకు ఎంతమిర్చయినా బరిస్తాము

అమెరికను కాంగ్రెసుకు రూజ్వాల్టు సందేశము

1943 సం॥నకు 560000 లక్షల డాలర్ల బడ్జెటు

యుద్ధకృషికి, విజయమునకు డబ్బులేమి ఆటంకపడదు

వాషింగ్టను, జనవరి 8:—

"మన జీవితవంథాను రక్షించుకొనుటకు ఎంత వ్యయమునైనా సరే మనము భరింప నిశ్చయించుకొని యున్నాము." అని అధ్యక్ష రూజ్వాల్టు తొలి "యుద్ధ బడ్జెటు" సందేశమును కాంగ్రెసుకు పంపుచూ తెలిపెను. 1943 సం॥నకు యుద్ధఖర్చులు 560000 లక్షల డాలర్లగు నని అతడు అంచనా వేసెను. నెలకు 50000 లక్షల డాలర్ల వ్యయము కావచ్చును. ఇప్పటికి నెలకు 20000 లక్షల డాలర్లు వ్యయ మగుచున్నవి. అపూర్వమైన దేశరక్షణ వ్యయమును భరించుటకు కొత్తపన్నులను, ధరలు హెచ్చకుండ చేయుటకు కార్యక్రమమును రూజ్వాల్టు తెలిపి, "మన యుద్ధకృషికి, విజయమునకు డబ్బులేమి ఆటంకంగా నుండకూడదు." అని సందేశమును ముగించెను.

వివరములు

అధ్యక్షు రూజ్వాల్టు తన సందేశములో యింకా యిట్లు తెలిపెను:—

"కరెన్సీమునకు తక్కువగా ఏమీ చాలదు. విమానములు, నావలు, యితర యుద్ధసామగ్రికిగాను ఖర్చుపెట్టే యీ అపార ద్రవ్యము సక్రమంగా వినియోగించుటకు మన పరిశ్రమలలో చాలా భాగమును యుద్ధ యుత్పత్తికి తక్కుగానే మార్చవలసియుండును. మన దేశ ఉత్పత్తిలో కనీ సం సగము మన యుద్ధకృషికి వినియోగింపవలెననిన్నీ మనం పట్టుదలగా నున్నసంగతి ఈ అనవాలలో తెలియగలదు. అక్షరాజ్యముల సవాలును ఈబడ్జెటు ఆధారంలో ఎదుర్కొనుచున్నది. మన యోధబలములకు కావలసిన మనుష్యులను, పరికరములను మనం ఏర్పాటుచేయవలెను. మన సంపత్తిని తూడదీయు సంస్థలకు డబ్బు ఇవ్వవలెను. ప్రజాస్వామ్యములకు మన దేశము ఆయుధాగారముగ నుండునట్లు మనం డబ్బు ఏర్పాటుచేయవలెను..... మన శత్రువులకంటె ఎక్కువ ఉత్పత్తి చేయకపోతే మనంవారినిమించి యుద్ధం చేయజాలము.

దేశరక్షణ, యుద్ధకార్యక్రమములలో 1940 సం॥లో 60000 లక్షలడాలర్లు వచ్చిన పన్నులవల్ల ఆదాయము 1943 లో 1,80,000 లక్షలడాలర్లకు హెచ్చి, మూడింతలగును. ఈ హెచ్చుకు ఉత్పత్తి కొంత, గత రెండుసంవత్సరములలో చేసిన పన్నుల శాసనములు కొంత కారణమగును.

సాధ్యమైనంతవరకు యుద్ధవ్యయమును పన్నుల ద్వారానే భరించవలెనని గతసంవత్సరము తాను తెలిపినకోరికను అధ్యక్షుడు మరొకసారి నొక్కి చెప్పి, 1943 ఫసలీకి అధికపన్నులద్వారా 70000 లక్షలడాలర్లు వసూలుకావలెనని చెప్పెను. అద్దెలు, దానములపై పన్నులమినహాయింపును తొలగించవలెననిన్నీ, కొన్నిరకాల వ్యాపార కంపెనీలకు పన్నులవిషయంలో ఇచ్చిన సౌకర్యములను సరించి తిరిగి ఆలోచించవలెననిన్నీ, పన్నులు లేని బుణపత్రముల జారీ మానవలెననిన్నీ అమితలాభాలపై పన్నులు వేయవలెననిన్నీ అధ్యక్షుడు సూచించెను. పేరోలీపన్నులు, ఎక్సయిజుపన్నులు, రాబడిపన్నులగురించి ఆలోచించవలెనని అధ్యక్షుడు కాంగ్రెసును కోరెను.

ఇంతలో ఫెడరల్ అప్పు దేశరక్షణ కార్యక్రమము ప్రారంభమైన 1940 జూన్ నెలలో 430000 లక్షల డాలర్లనుండి 1943 జూనకు 11,00,000 లక్షల డాలర్లకు హెచ్చును.

1943 జూన్ 30 తో అంతమయ్యే సం॥లో మొత్తం ప్రభుత్వం రాబడి 178520 లక్షలడాలర్లు, ఖర్చు 589280 లక్షల డాలర్లగ నుండునని అధ్యక్షుడు అంచనావేసెను. ఈ ఖర్చులో 527860 లక్షల డాలర్లు దేశరక్షణకు వ్యయమగును. 1943 జూన్ 30 కి దేశం బుణము 1104210 లక్షల డాలర్లగును. ప్రపంచచరిత్రలో కెల్ల యిది పెద్దబడ్జెటు అనిన్నీ, జర్మనీ ప్రతిపాలు ఖర్చు వెచ్చే యుద్ధవ్యయమునకు ఇది రెండింతలని ప్రభుత్వాధికారులంటున్నారని నిన్నీ రూజ్వాల్టు పత్రికా ప్రతినిధుల ప్రత్యేక సభలో తెలిపెను.

1943 సం॥కు 136000 డాలర్ల యుద్ధవ్యయమును ఆమోదించవలెనని అధ్యక్షు రూజ్వాల్టు తొలుతటి సందేశములో కోరెను 1941 జనవరి 3 న రక్షణ ఖర్చు 290000 లక్షల డాలర్లు అయ్యెను. 1941 లో దానికి మరి 460000 లక్షల డాలర్లు చేర్చబడెను. మొత్తం 750000 లక్షల డాలర్లలో ముందు బాధ్యతలకు 240000 లక్షల డాలర్లు మిగిలియున్నవి. శత్రువుకంటె మనం అమితంగా ఉత్పత్తి చేయవలెను. ప్రపంచ యుద్ధంలో ఏ రంగమునైనా శత్రువును అణచుటకుగల్గి ఆయుధపరికరములను సరఫరా చేయుటకు మనకు శక్తియున్నదాయనిసంకోచించకపోయినంత ఎక్కువగా మనం ఉత్పత్తిచేయవలెను. మనం అట్లా ఉత్పత్తిచేయడంలో గెలుస్తాము.

అప్పులు

సైనదలిపిన పన్నుల సూచనలనే గాక, సీరియల్ సెక్యూరిటీ ట్రస్టు ఫండులను హెచ్చించుటకు ఎక్కువసొమ్ము ఇవ్వవలెనని అధ్యక్షుడు సూచించెను.

యుద్ధకార్యక్రమమునకు ఎక్కువపన్నులే కాక, ఎక్కువగా అప్పులుతీయుట అవసరమని అధ్యక్షుడు హెచ్చరికజేసి, ఈ ఫసలీలో 190000 లక్షల డాలర్లు, వచ్చే ఫసలీలో 340000 లక్షల డాలర్లు ప్రజలనుండి బుణం కావలెనని అధ్యక్షుడు తెలిపెను.

ఫెడరల్ అప్పు ఈ విధంగా వృద్ధియగుట వల్ల సాధ్యపడ్డ 1940 లో 10000 లక్షల డాలర్లుంటే 1943 లో 25000 లక్షల డాలర్లు అగును. ధరలను ఫకాలమున అదుపులో నుంచుటతో యుద్ధానంతర కాలమున మరల అప్పుతీయనవసరముండదని అధ్యక్షుడు తెలిపెను.

ఇతర కార్యక్రమము

బడ్జెటు సందేశములో యుద్ధానికి ప్రత్యక్ష సంబంధంలేని ఖర్చులుకూడా తెలపబడెను. వీటిని సాధ్యమైనంత తగ్గించిరి, లేదా యుద్ధ సమస్యలో ఇమిడ్చి, పెద్ద ఫెడరల్ సహాయ కార్యక్రమములలో చేర్చిరి. పబ్లిక్ వర్క్సు కార్యక్రమము యుద్ధసందర్భమునకు తగినట్లు సద్దబడుచున్నది.

అధ్యక్షు రూజ్వాల్టు తన సందేశములో రేషను కూడ్లుగురించి ప్రస్తావించెను. కాని, ప్రస్తుతం జీవితావసరములకు కరవులేదు కాబట్టి, ప్రస్తుతం అట్టి కార్డులు జారీచేయనవసరం లేదనెను.

యుద్ధవ్యయ వివరములు

అధ్యక్షు రూజ్వాల్టు ప్రతిపాదించినట్టి యుద్ధ బడ్జెటులో దేశరక్షణకు ప్రత్యేకింపబడిన 127860 లక్షల డాలర్లలో పెద్దమొత్తము 186180 లక్షలడాలర్లు యుద్ధశాఖకు ప్రత్యేకించబడెను. మొదటి ప్రపంచ సంగ్రామంలో ఆఖరుసంవత్సరమున ఇంత మొత్తము అన్ని యుద్ధకార్యములకు వినియోగింపబడెను.

ఆతర్వాత పెద్దమొత్తము 170000 లక్షల డాలర్లు నౌకా మెంటల్ అంశాలు అనియున్నది. ఈ మొత్తాన్ని ఫలానాదానికని ఎంచలేదు. ముందు యుద్ధఅవసరములబట్టి పంచబడును. యుద్ధశాఖకు 186180 లక్షల డాలర్లు బడ్జెటులో వేయబడెను. ఈ సంవత్సరములో 116660 లక్షలడాలర్లు ఇవ్వబడియుండెను. నిన్న 1,85,000 విమానములు 1,20,000 టాంకులు, 55 వేల టాంకువిధ్వంసక ఫిరంగులు కావలెనని అధ్యక్షుడు చెప్పియుండెను. అందులో యుద్ధశాఖకు వచ్చేవాటికి పైమొత్తమునుండి వ్యయపెట్టబడును.

నౌకాశాఖకు 88490 డాలర్లు ఇవ్వబడినవి. ఈసంవత్సరం మొత్తం 58330 లక్షల డాలర్లు. ఉభయ సముద్రనౌకాదళమును త్వరగా ఏర్పరచుటకు ఈ మొత్తము వినియోగమగును.

ఆరుపుకాపులకు ఈబడ్జెటులో 75000 లక్షల డాలర్లు ఏర్పాటుచేయబడినవి, ఈ సంవత్సరంలో 35000 లక్షల డాలర్లు ఇవ్వబడినవి.

మారిషైటు కనిమనుకు ఈబడ్జెటులో 16750 లక్షల డాలర్లు. ఈసాలుకు 6850 లక్షల డాలర్లు. 1943 ఆఖరుకు 180 లక్షల టన్నుల నావలను తయారుచేయుటకు ఈ మొత్తం ఇవ్వబడినది.

టర్కీలో అమెరికను రాయబారి

స్టీనుహార్టుగారు

వాషింగ్టన్, జనవరి 8:—

రష్యాలో అమెరికను రాయబారిగా పని చేయుచున్న లారెన్సుస్టీన్ హార్టుగారు ఇక టర్కీలో అమెరికాసంయుక్తరాష్ట్రముల తరఫున రాయబారిగా పనిచేయుదురు. వీరి నియామకమునకు గొప్ప ప్రాముఖ్యము కలదని ప్రముఖుల అభిప్రాయము.

బర్మా-చైనా రైలుమార్గం

త్వరలో నిర్మాణము పూర్తిచేయు ఏర్పాటులు

రంగూనువై కొద్దిపాటి విమానదాడులు

రంగూను, జనవరి 8:—

బర్మాను చైనాలోని యూనాను రాష్ట్రముతో కలుపు రైలుమార్గము యొక్క నిర్మాణమును త్వరలో పూర్తిచేయుటకుగాను కార్మికులు రోజు 12 గంటల సేపు పనిచేయుచున్నారు. 30 లక్షల ఘనగజముల మట్టిని ఎత్తి పోసిరి. రయిలు మార్గ నిర్మాణమునకు సంబంధించిన యితర కార్యములును అతి మరుకుగా జరుగుచున్నవి. అమెరికను సైన్యమునకు సంబంధించిన ఇంజనీరు ఇచ్చట సలహాదారుడుగా పనిచేయుచున్నాడు.

రంగూనుపై దాడులు

రంగూను, జనవరి 7:—

నిన్నరాత్రి తెల్లవారు జామున 3 గంటలకు రంగూనుపై గల రన్నవిమానాశ్రయముపై కొలదిగా బాంబులు పడెనుగాని మనుష్యులకు ఆస్తికి నష్టము కలుగలేదు. బాంబులువేయుటకుముందు క్రింద ఏమున్నవి అని గుర్తు తెలియుటకుగాను జపాను విమానములు మంటబు పడవేసెను. విమానములను చెదరగొట్టుటలో విమానవిధ్వంసక ఫిరంగులు బాగా పనిచేసినవి.

రాత్రి, అంతకుముందు ఒకమాటు దాడి జరిగెను.

నేడు (బుధవారం) సాయంత్రం 4 గంటలకు రంగూనుపైకి విమానములు వచ్చెనుగాని బాంబులుపడలేదు. హెచ్చరిక మ్రోగగానే బ్రిటిషు అమెరికను విమానములు పైకిలేచెను. ఆసమయమున పాత్లెయినులో బాంబులు పడెను.

వెన్నెల రోజులగుటవల్ల మూడురాత్రులు నుండియు వరుసగా ప్రతిరాత్రి జపాను విమానసందర్శన మగుచున్నది. కాని బర్మాలో జపాను విమానబలము కన్న బ్రిటిషు అమెరికను విమానబలము ఎక్కువని నిశ్చయముగా చెప్పవచ్చును. అందువల్ల పగటిపూట జపాను విమానములు బర్మాకు వచ్చుటకు జంకుచున్నవి.

తాయిలాండు ముఖ్యపట్టణమువై దాడి

రంగూన్, జనవరి 8:—

తాయిలాండు ముఖ్యపట్టణమగు బ్యాంకాకుపైన బ్రిటిషువిమానములు బుధవారం బాంబులువేసెను.

ఫిలిప్పైన్సు

జపానుబ్యాంకు స్థాపనం

అమెరికను నేవలపై బాంబులు

వాషింగ్టన్, జనవరి 7:—

ఫిలిప్పైన్సులో యుద్ధము తీవ్రత వహించినదనియు, అమెరికను నేవలపై జపాను విమానములు బాంబులు గురిపించుచున్నదనియు, అమెరికను నేవలు బాంబులను లక్ష్యపెట్టక నేలమీద జపానుసేనతో ధైర్యముగా పోరుచున్నదనియు అమెరికా సంయుక్తరాష్ట్ర సైన్యాధికారులు చెప్పిరి.

డావో దగ్గర ఒక జపాను క్రూయిజరుకు కొద్దిగా దెబ్బతగిలినట్లును జపాను జలాంతర్గామి ఒకటి పసిఫిక్ సముద్రములో మునిగినట్లును జపాను ఒప్పుకొనెను.

మనిలాకు సమీపమునున్న కారిగిడారు దీవిమీదను బటాన్ ప్రదేశముమీదను 45 జపాను విమానములు కొన్నిగంటలసేపు దాడి గావించెనుగాని వాటిలో ఒక్కటి అమెరికను ఫిరంగుల గురికి నేలగూలినవనియు అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధశాఖవారు ప్రకటించిరిగాని నష్టమునకు సంబంధించిన వివరము లింకను తెలియలేదు.

ఫిలిప్పిన్సులో జపానుబ్యాంకు

జపానువారు తామాక్రమించిన ప్రదేశములను ఆర్థికముగా దోచుకొనుట కద్యుక్తులగుచున్నారని ఫిలిప్పిన్సులోవారు బ్యాంకు స్థాపించిరని వచ్చినవార్తనుబట్టి ఊహించవచ్చును. జపాను ఆక్రమించిన తూర్పుఆసియా దేశములలో జపానువారు స్థాపించు కంపెనీలకు ధనసహాయము చేయుటే ఈ బ్యాంకు యొక్క ఉద్దేశ్యము.

బ్రిటిషు అమెరికను విమానబలము ఎక్కువని నిశ్చయముగా చెప్పవచ్చును. అందువల్ల పగటిపూట జపాను విమానములు బర్మాకు వచ్చుటకు జంకుచున్నవి.

తాయిలాండు ముఖ్యపట్టణమువై దాడి

రంగూన్, జనవరి 8:—

తాయిలాండు ముఖ్యపట్టణమగు బ్యాంకాకుపైన బ్రిటిషువిమానములు బుధవారం బాంబులువేసెను.

డచ్ ఈస్టిండీసు సంరక్షణ

మిత్రమండలి సంప్రతింపులు

మలయాతర్వాత డచ్ ఈస్టిండీసుకే ప్రాముఖ్యము

జపానుచేతికి చిక్కకుండ పెట్రోలుగనులను నాశన మొనరింతురు

కాన్బరా, జనవరి 7:—

డచ్ ఈస్టిండీసు కొత్తగవర్నరు జనరలు వాన్ మూక్ గారిట్లు చెప్పిరి:

"డచ్ ఈస్టిండీసులో పెట్రోలుగనులు బావులు శత్రుహస్తగతము కాకుండ నాశనముచేయుటకై ఆరునెలలనుండి యోచనలు చేయుచుంటిమి. ఇచ్చటియంత్రాగారములను సురక్షితమగు స్థలములకు చేర్చి పెట్రోలుగనులకు నిప్పంటించెదము. పెట్రోలుగనులను ధ్వంసముచేసినను గూడ ఆరునెలల తర్వాత మరల జపాను ఆగనులను సరిచేసి పెట్రోలు తయారుచేయగలిగియుండును. కాబట్టి ఆరునెలలపా టిపెట్రోలు శత్రువుకు చెందకుండ నివారించుట సాధ్యము."

కాన్బరా, జనవరి 7:—

వాన్ మూకుగారు తెలియజేసినట్టి ఇతర ముఖ్యమగు సంగతులు:—

"సింగపూరు శత్రువశము కాకుండ నిలువబడునని నాకు నమ్మకముగలదు. జపానువారు సింగపూరుకు బయటి ప్రపంచముతో సంబంధము లేకుండజేసి, జపానువారు దానిని చుట్టుకొని ఇతరస్థలములకు యథేచ్ఛగా పోగలిగిన, బ్రిటిషువారికి సింగపూరుయొక్క ప్రాముఖ్యము తగ్గిపోవును.

ఆస్ట్రేలియాప్రధాని యగు కర్టిసుగారితో సంప్రతింపులు జరిపితిని. డచ్ ఈస్టిండీసుకు సర్వసహాయము చేయుటకు కర్టిసుగారు సంసిద్ధత తెలిపిరి. ఆస్ట్రేలియా ఎంతవరకు సహాయము చేయగలదు సంగతిని ఆస్ట్రేలియా సైనికాధికారులతో చర్చింతును.

మలయాతరువాత ముఖ్యముగా రక్షింపవలసిన దేశము డచ్ ఈస్టిండీసు.

డచ్ ఈస్టిండీసు ఆస్ట్రేలియాలు కలసి చర్చించి జపానుసేనలను ఆస్ట్రేలియాకు ఉత్తరమున నే నిలువరించవలెనని, అట్లు నిలువరించనిచో తరువాత అపుట చాలాకష్టసాధ్యమనియు నిర్ణయింపబడినది."

ఆస్ట్రేలియా డచ్ ఈస్టిండీసు రాజకీయసంబంధం

ఆస్ట్రేలియారాయబారి డచ్ ఈస్టిండీసులోను డచ్ ఈస్టిండీసురాయబారి ఆస్ట్రేలియాలోను ఉండుటే ఏర్పాటు గావింపబడును. వర్షిటులో డచ్ ఈస్టిండీసు రాయబారిగానున్న వాన్అరస్సెల్‌గా రాష్ట్రేలియాలో డచ్ ఈస్టిండీసు రాయబారిగా నుందురు.

డచ్ ఈస్టిండీసు బలము

బటేవియానుండి బ్రిటనకు తిరిగివచ్చిన డచ్‌మంత్రియగు కర్సెన్సుగారిట్లు చెప్పిరి:—

"జపానుతో యుద్ధములో ఇంతవరకు డచ్ ఈస్టిండీసు నౌకాదళము విమానదళము కలసి రెండు జపాను డిస్ట్రాయర్లను, రెండు క్రూయిజర్లను, సైనికులను మోసికొని వచ్చు నావలను తొమ్మిదింటిని, పెట్రోలును మోసికొని వచ్చు నావలను రెంటిని ముంచివేసెను. ఒక జపాను విమానవాహకనావపైనను రెండు డిస్ట్రాయర్లపైనను రెండు క్రూయిజర్లపైనను బలముగ దెబ్బలుతిన్నవి. అవి చాలావరకు పాడయ్యెను.

బ్రిటను అమెరికాల నుండి సహాయము వచ్చుచో జపానుసేనల త్రోపిడిని డచ్ ఈస్టిండీసు ఆపివేయగలుగును. దేశీయులుమాత్ర సహాయముచేయుటకు సిద్ధముగా నున్నారు.

డచ్ ఈస్టిండీసుకు 2 వేల ప్రథమశ్రేణి విమానములు కలవు. ఫిరంగులను నుంచుటకు తేలికటాంకులను ఆ దేశము తయారుచేసికొనగలుగుచున్నది. తుపాకులు రివాల్వర్లు మొదలయినవాటిని బ్రిటను అమెరికాలు పంపవలెను. ఇంతవరకు కాలేశములో ఆహారపదార్థములను ప్రజలు ఫలాని పరిమితికన్న దుర్వినియోగపరచకూడదను నియమము జరుపలేదు. బియ్యము యథేచ్ఛగానున్నది. పెట్రోలు రబ్బరు తగరము బియ్యము జపానుకు లేవు. డచ్ ఈస్టిండీసుకు కావలసినంత ఉన్నవి.

లిబియాయుద్ధం

హాల్ఫయాను చుట్టివేయుచుండుట

అక్షసుబలములపై నిరంతర విమానదాడులు

కాప్టెలీవెట్రానోలో 44 శత్రు విమాననాశనము

కెయిరో, జనవరి 7:—

హాల్ఫయాలో ఒంటరైపోయిన అక్షసుబలములపైకి సామ్రాజ్యబలముల క్రమంగా మూసుకొనివచ్చుచున్నదని అధికారిత్యా తెలుపబడినది.

ఇవాళటి మధ్యప్రాచ్యప్రకటనలో ఇట్లు తెలిపిరి:—

"ముందరిప్రాంతమున చూపు ఆననందున, తుపాను వాతావరణంవల్ల మన సంచార దళములకు, విమానములకు ఆటంకం కలిగినది. హాల్ఫయా ప్రాంతమున శత్రుస్థానములపై ఆకాశమునుండి తీవ్రంగా దెబ్బతీయుటకు కూడ వాతావరణము అధ్వాన్నంగా నున్నందున కొంత ఆటంకం కలిగినది. కాని ఈ ప్రాంతమున ఒంటరిగాచిక్కిన శత్రుబలముపైకి మనసేనలు క్రమంగా మూసుకొనివచ్చుచున్నవి.

నిరంతర విమానదాడి

లండన్, జనవరి 7:—

ప్రతిపావుఘంటకు బ్రిటిషు బ్లెన్హీం బాంబర్లు, స్వతంత్ర ఫ్రెంచి విమానములు హాల్ఫయాపైకి వెళ్లుచున్నవి. ఈ బాంబర్ల ఎడతెగని విహారము తెల్లవారుటతో ప్రారంభమై, సాయంత్రం వరకు ఆగుటలేదు. బార్డియాలో వలెనే తీవ్రంగానున్నది. శత్రువు బయటికిరాలేక, ఏమిచేయలేక యున్నాడు. సైనిక ప్రయోజనంగల ప్రతిచోటనైన బాంబులువేయుటే గాక బ్లెన్హీం వైమానికులు హాల్ఫయాకనుమకు ఒకమైలుదూరమునున్న బీచికి ఏనావయైనా సాహసించి వచ్చునేమోయని హుషారుగ చూచుచున్నారు. సముద్రమార్గమున సరఫరాలు రాకుండ జేయుటకు సర్వవిధాల జాగ్రత్త తీసుకొంటున్నారు.— అని విమాన మంత్రివర్గ వార్తాసంఘం తెలిపినది.

రోము ప్రకటన

రోము, జనవరి 7:—

లిబియాలో సోలుం - హాల్ఫయా ప్రాంతమునున్న ఇటాలియను స్థానములపైశత్రువులు తీవ్రంగా ప్రయోగింపబడినట్లు ఇవాళటి రోము ప్రకటన తెలిపినది.

44 శత్రువిమాన నాశనము

కెయిరో, జనవరి 7:—

ఆదివారంనాడు సిసిలీలోని కాప్టెలీవెట్రానో విమానాశ్రయంపై బ్రిటిషు విమానములు జరిపినదాడిలో 44 శత్రువిమానములు నాశనమొనర్పబడినవి. సోమవారం రాత్రి బ్రిటిషు విమానములు ట్రిపాలీపై దాడిజరిపినవి. శత్రువు టోబ్రూకు హార్బరుపైన బూఅమూద్ అవతరణభూమిపైన దాడిజరిపెను. నష్టం అల్పము. నాలుగు విమానములు మనవి తిరిగిరాలేదు, అని మధ్యప్రాచ్యవిమానశాఖవారు ప్రకటించిరి.

మధ్యధరాకు జర్మను జలాంతర్గాములు

లండను, జనవరి 7:—

ఇటీవల అట్లాంటిక్‌నుండి జర్మను యాంబోట్లు మధ్యధరాసముద్రమునకు మార్చబడినవి. అట్లాంటిక్‌లో అవి పనిజేయుటవల్ల లాభం కలుగుటలేదు కాబోలు. ఇటీవల అట్లాంటిక్‌లో, మధ్యధరాలో ఎక్కువగా యూబోట్లు మునబడుచున్నవి. అవి బ్రిటిషుదాడులు గట్టిగానున్నవని నిరూపించుచున్నవి. కాని నాజీనావికుల ధైర్యం చెడినట్లు తెలుపవు. నెట్టాన్యను, కాందహారు శత్రుమందుగనులవల్ల నాశనమైనవి; బ్రిటిషు మందుగనులవల్ల శత్రువుకుకలిగిన నష్టములను తెలిపితే ఆవిషయములో బ్రిటను పశుకబడలేదని తెలియగలదని అధికారవర్గము లంటున్నారు.

రోమెల్ సేనాని

కెయిరో, జనవరి 7:—

రోమెల్ సేనాని జ్వరంవల్ల ఆఫ్రికానవలి వెళ్లెనని పైదేశాలనుండివచ్చినవార్తలు ధ్రువపడలేదు. రోమెల్ సేనాని ప్రఖ్యాతి తగ్గిపోతున్నది కాబట్టి, దానిని సమర్థించడానికిగాను జర్మనువేసిన ప్రచార మిదియని కెయిరోలో తోసివేస్తున్నారు.

అంబాయనాపై జపాను విమానదాడి

బటేవియా, జనవరి 7:—

డచ్ ఈస్టిండీసు దీవులలో ఒకటగు అంబాయనాలో సైనికస్థావరములపై 8 శత్రు విమానములు 20 బాంబులువేసెను. 3 పౌరులు మరణించిరి. 2 గాయపడిరి.

మిత్రమండలికి చీనా సహాయము

సర్వస్వము నర్పించుటకు దృఢనిశ్చయము

విజయమునందు డా॥ వెల్లింగ్టన్‌కూ నమ్మకము

లండన్, జనవరి 7:—

26 దేశములవారు గావించుకొనిన ఒడంబడికకు సర్వస్వము నర్పించుటకు చీనా నిశ్చయించుకొనినది. అందరు కలిసి చేయుచున్న ఈపోరాటములో హృదయపూర్వకముగా చీనా పోరాడును. మిత్రమండలి ప్రయత్నము సంపూర్ణముగా ఫలించువరకు చీనా వైకెత్తిన ఆయుధములను క్రిందికి దించదు." అని చీనా రాయబారి డా॥ వెల్లింగ్టన్ కూగారు లండనులో నేవనల్ డిఫెన్సు క్లబ్బునందు ప్రసంగించుచు చెప్పిరి.

యుద్ధపరిస్థితులను సింహావలోకనము గావించుచు రష్యా లిబియాలలో విజయములు కలుగుచుండుటయు, అమెరికా యుద్ధములో ప్రవేశించుటయు ఆశాజనకముగా నున్నవనిరి.

పరరాజ్యములను జయింపవలెనను సంకల్పముతో జపానువారు దూరప్రాచ్యమునందు గావించిన ద్రోహమును డా॥ కూగారు తీవ్రముగా ఖండించి ప్రారంభదశయందు జపాను గెలిచినమాట వాస్తవమే యని చెప్పిరి. 'కాని, ఈవిజయము ద్రోహమువలన వారికి లభించెను. బందిపోటు దొంగలు, హంతకులు తమకు కావలసిన ఆయుధములను తీసికొని హఠాత్తుగా ప్రజలపైబడినప్పుడు వారికి తాత్కాలికమగు జయముకలుగును గదా! జపాను విజయము గూడ నిట్టిదే. దూరప్రాచ్యములో మిత్రమండలి వారిస్థితి ప్రస్తుతము అదుర్దా కలిగించకతప్పదు. ఎదుకనగా, అచ్చటి సైనికులకు సహాయముగా క్రొత్తసేనలను పంపుటకు కొంతకాలముపట్టును. ఇకముందుకొంతకాలము స్థితిగతులు యిప్పటికంటె అధ్వాన్నమై తరువాత నభివృద్ధియగును. స్థితిగతులు తప్పక అభివృద్ధియగునన్నమాటమాత్రము నిశ్చయం. చీనాకు యుద్ధసామగ్రి రంగూనుద్వారా రావలసియున్నది. బర్మారోడ్డు చీనాకు ప్రాణతుల్యమైనది. ఉత్తరమున మరియొక రోడ్డుద్వారా చీనాకు యుద్ధసామగ్రి తెప్పించుటకు యేర్పాటులు జరిగినను బర్మారోడ్డు మంచిస్థితిలోనుండుట అత్యావశ్యకమని డా॥ కూగారనిరి.

చీనాకు దూరప్రాచ్యముయొక్క ప్రాముఖ్యము

చీనా, బ్రిటను, అమెరికాలకు దూరప్రాచ్యము సైనికముగాను, ఆర్థికముగాను యెంతో ముఖ్యముగా డా॥ కూగారు వివరించుచు, యుద్ధ వ్యామోహమునందు తగుల్కొనిన జపాను నాయకులు సరియైన అవకాశము కలుగుచో సైబీరియామీదగూడ పడలిపెట్టరని చెప్పెను. ఆసియాఖండము ముడిపదార్థముల భాండారమై యున్నది. ఈ ముడిపదార్థములు జపానువారి హస్తగతమగుచో ఈప్రపంచయుద్ధములో మిత్రమండలివారు జయముగాంచుట కష్టము.

'ప్రపంచ స్వాతంత్ర్య పోరాటములో నంతర్భాగమగు పసిఫిక్ యుద్ధముగూడ చాలముఖ్యమైనదే. ఐరోపా ఖండమునందలి రాక్షసు డెంతక్రూరుడో ఆసియాఖండమునందలి రాక్షసుడుగూడ అంత క్రూరుడే. ఆ రాక్షసుని హతమార్చినట్లు ఈ రాక్షసునిగూడ హతమార్చవలసియున్నది. స్వాతంత్ర్యమునకై పోరుచున్న దేశములవారు ఈ విషయములను గ్రహించియేయుండిరి. ఆసియాలో రక్షింపదగిన స్థలములను రక్షించి, చేయిజారిపోయిన ప్రదేశములను కాలక్రమేణ జయించు స్థిరసంకల్పమును ఒడంబడిక చేసుకొన్న 26 దేశములవారు ప్రకటించియుండిరి. ఈ 26 దేశములవారును ఈ మహాత్కార్యమునందు ఏకమైరి.

ప్రెసిడెంటు రూజువెల్టు కాంగ్రెసువారికి పంపిన సందేశము స్వాతంత్ర్యకాముల దరికిని ధైర్యోత్సాహములు కలిగించునదిగా

(6 వ పేజీ చూడుడు)

మలయాలో బ్రిటిషు విజయము

కువలా సెలాంగరునుండి శత్రుసేనను తరిమివేయుట

బ్రిటిషుసేన లింకను ఉత్తరమున ముందుకు పోవుచున్నవి

కేలంటను ప్రాంతమును జపాను తాయిలాండున కిచ్చుట

సింగపూరు, జనవరి 7:—

బ్రిటిషువారు కువలాసెలాంగరునుండి శత్రువును తరిమివేసిరనియు, బెర్నాంనదివద్దనున్న జపాను సేనను నాశనము చేయుటకుగాను ఉత్తరముగా ముందుకు పోవుచున్నారనియు బ్రిటిషుప్రకటన సూచించుచున్నది.

సింగపూరు, జనవరి 7:—

సింగపూరునుండి వెలువడిన బ్రిటిష్ ప్రకటనలో ఇట్లున్నది:—

పేరాక్ రంగం

పేరాక్‌నది ముఖద్వారమువద్ద బ్రిటిషు సేన ఉన్నది. యిచ్చట శత్రుసేన టాంకుల సహాయముతో నేడుదయము చూపిన విజృంభణము త్వరలో చల్లారిపోయెను. ఒక్క చోటమాత్రము శత్రువు కొంచెము ముందుకు త్రోసికొనివచ్చెను.

కువలా సెలాంగర్ రంగం

కువలాసెలాంగరు ప్రదేశములో చెప్పుటకేమియు లేదు.

మలయా తూర్పుకోస్తాలో క్వాంటాన్ విమానాశ్రయము గల పహాంగు ప్రదేశము బ్రిటిష్‌సేన క్రమముగా ఖాళీచేయుచున్నది.

క్లాంగుపైన నిన్న శత్రువిమానములు దాడి జరపలేదు. ఏవిధమగు నష్టము కలుగలేదు. సింగపూరులో నిన్నసాయంత్రం హెచ్చరిక వినిపించెను. కాని బాంబులు పడలేదు.

కువలా సెలాంగరులో బ్రిటిషువిజయము

కువలాసెలాంగరు చేరుకొనుటవల్ల, అచ్చటికిదక్షిణోత్తరమునున్న బ్రిటిషుసేనను చుట్టుముట్టు జపానుప్రయత్నము విఫలమైనదనియే చెప్పవచ్చును. బ్రిటిషుసేనలు ప్రారంభించిన తిరుగు దాడులఫలితంగా కువలాసెలాంగరును శత్రువు విరమించెననియు అచ్చటి నుండి శత్రువును బ్రిటిషుసేన తరిమివేసెననియు అర్థము. బ్రిటిషుసేన అంతటితో తృప్తిపడక ఉత్తరముగాపోయి బెర్నాంనది దక్షిణప్రాంతములో నున్న జపాను సేనను నాశనమొనరించుటకు ప్రారంభించినది.

లండను, జనవరి 7:—

మొట్టమొదట మలయాలో నావలపై తెచ్చి సేననుదింపుట జపానుకు సులభముగా నుండెను. కాని పోనుపోను జపాను అట్లు సేనను తెచ్చిచేర్చుట దుస్తరమగునని బ్రిటిషు సైనికాధికారులు తెలియజేయుచున్నారు.

సింగపూరు, జనవరి 27:—

పేరాక్ నదీప్రాంతమున నున్న జపాను సేన ఆరవ జపాను సైనికడివిజను. 1939 లో దక్షిణచైనాదాటి ఇండోచైనాలో ప్రవేశించి హానోయిని పట్టుకొన్నది, ఈ సేనయే.

తాయిలాండుకు పారితోషికము

కేలంటను ప్రాంతమును పూర్వకాలమున తాయిలాండు రాజుకు బంగారపుపన్నులను అప్పుడప్పుడు పంపుచుండిరి. స్నేహసూచకముగా వాటిని పంపుచున్నట్లు మలయా చెప్పెను. వాటిని కప్పముగా పంపుచున్నట్లు తాయిలాండు ఇటీవల పేచీపెట్టి కేలంటను ప్రాంతములు తమకు లోబడిన ప్రదేశములని వాదులాడెను. ఈ ప్రదేశములు తిమవశమగుటవల్ల ఇప్పుడు జపానువారు వాటిని తాయిలాండుకు ఇయ్యవలచుచున్నారు. మలయాకు సేనలు పంపుటకు తాయిలాండు బాకి యిచ్చినందుకు ఈ విధముగా బహూకరించుట అవసరమని జపాను తలచుచున్నది

గుంటూరు జిల్లాబోర్డు

సూపర్ సీడ్ ఉత్తర్వును రద్దుచేయకోరుట

ప్రభుత్వమునకు సమాధానం

(స్వకీయవిలేఖరి)

ఒంగోలు, జనవరి 7:—

గుంటూరు జిల్లాబోర్డు సమావేశము నేడు ఉదయం 8-30 గంటలకు ఇచ్చటికి 13 మైళ్ల దూరములోనున్న చీమకుర్తి గ్రామములో బోర్డు పాఠశాలయందు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను సమావేశమైనది. 42 మంది సభ్యులు హాజరైరి. హాలు అంతయు ప్రేక్షకులతో నిండియుండెను.

ఈ సభ ప్రత్యేకముగా 10-12-41 తేదీన ప్రభుత్వమువారు జిల్లాబోర్డును ఎందుకు సూపర్ సీడ్ చేయగూడదో తెలపవలసినదిగ చేసిన ఉత్తర్వులోని అంశములగూర్చి చర్చ జరిగి, తీర్మానము అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడినది. తీర్మానము ఓటుకు పెట్టగా 24 గురు అనుకూలముగాను, 16 గురు ప్రతికూలముగాను, 1 తటస్థుగా నుండిరి.

ప్రభుత్వమువారు 10-12-41 తేదీన పంపిన ఉత్తర్వులో దిగువ కారణముల తెల్పుచు గుంటూరు జిల్లాబోర్డును 3 సం॥లపాటు ఏలరద్దు చేయగూడదో తెలుపవలసినదిగ చేసిన ఉత్తర్వులోని అంశములగూర్చి చర్చ జరిగి, తీర్మానము అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడినది. తీర్మానము ఓటుకు పెట్టగా 24 గురు అనుకూలముగాను, 16 గురు ప్రతికూలముగాను, 1 తటస్థుగా నుండిరి.

ప్రభుత్వమువారు 10-12-41 తేదీన పంపిన ఉత్తర్వులో దిగువ కారణముల తెల్పుచు గుంటూరు జిల్లాబోర్డును 3 సం॥లపాటు ఏలరద్దు చేయగూడదో తెల

గుంటూరు జిల్లా బోర్డు సమాధానం

ఆంధ్రపత్రిక

చాంప్షాలో జపాను పరాజయం

రష్యాయుద్ధం

—(11)—

మొజెయిస్కు సోవియటు వశమైనదా?

ఓరెలు ప్రాంతమున రష్యను పురోగమనము

క్రిమియాలో సోవియటు నిర్మూలన జర్మను దాడులు

హాగ్లండు లంకలో రష్యను సేనలు దిగినవి

మాస్కో, జనవరి 7 —

సోవియటు రష్యా ప్రకటన యిటు తెలిపినది:—

జనవరి 7 న అనేక ప్రాంతాలలో మా సేనలు శత్రువుపై వెనకకు పడమరగా వెట్టుచూ, ముందుకు సాగినవి. ఓరెల్ కలగా మధ్యనున్న మెస్కోవుస్కు మొదలు కొన్ని జనావాసములను ఆక్రమించినవి. జరిగిన పోరాటమునందు జర్మనులకు అమిత నష్టం కలిగినది జనవరి 6 న 11 జర్మను విమానములు నాశనమొనర్పబడెను. మాకు రెండు విమానములు నష్టమైనవి జనవరి 7 న మాస్కో దగ్గర విమానాన్ని కలిగిన "రెండు జర్మనువిమానములను కూల్చివేసినవి"

అనుబంధప్రకటన ఒకటి యిట్లు తెలిపెను— లెనిన్ గ్రాడు రంగమున మూడువిమానములు, మూడు జర్మను హాంగరును, ఒక మరమత్తుపాపు తసులబెట్టినవి అయిదు ఫిరంగులను, 40 లైంట్రక్కులను నాశనం చేసెనని 100 మంది అధికారులను సైనికులను రూపుమాపినవి"

మాస్కోరంగమున సోవియటు సేనలు స్టేషనును ఆక్రమించినప్పుడు 200 రైలు ట్రక్కులను, మూడు ఇంజన్లను, 1 00 కు పైగా విమానబాంబులను, విస్తారంగా మందు గుండుసామగ్రిని పట్టుకొని 500 కు పైగా శత్రువధికారులు, సైనికులను రూపుమాపినవి

మొజెయిస్కు పట్టుపడెడు

లండను, జనవరి 7—

మాస్కో రంగమున ఒక ముఖ్యపట్టణమైన మొజెయిస్కును రష్యనులు తిరిగి పట్టుకొనిరని మాస్కోనుండి ఒకవార్త వచ్చినదా కాని అది ఇంతవరకు ధ్రువపడలేదు.

క్రిమియాలో

బర్లిన్, జనవరి 7 —

క్రిమియాలోని యుపటోరియా అను స్థానమున దిగిన రష్యనుబలములు ఇంటిటిరార్డ్ జరిగినయుద్ధములో రూపుమాపబడినవి ఫియడోసియాకు సైరృతిన దిగిన స్వల్పబలములు రుమేనియనదళములు చిదిగగొట్టబడి ఖార్కావుకు ఈశాన్యమున మా శ్రేణులలో కలిగిన లీలికను బట్టుదాడులలో సర్దిదిద్దబడెనిమి, అని ఒక జర్మనుప్రకటన తెలిపినది

హాలోగ్లాండులంకలో

రష్యను సేనలు దిగుట

స్టాకుహోమ్, జనవరి 7:—

గత శుక్రవారములో ఫిన్నులు తిరిగి సంపాదించినహాలోగ్లాండులంకలో రష్యనులు అకస్మాత్కరంగా దిగినట్లు బర్లిన్‌లో బాగా తెలిసినవారు తెలుపుచున్నారు. హాలోగ్లాండులంక ఫిన్నిషు సింగుశాఖలో నున్నది.

జర్మనులు ఇంకా

శీతకాలశ్రేణి చేరలేదు

తూర్పురంగమున నున్న జర్మను సేనలు ఇంకా తమ శీతకాలశ్రేణికి చేరలేదని కడపటి జర్మను వార్త తెలుపుచున్నది. రష్యనులు చూపుచున్న విజృంభణలు శ్రేణికి చేరడం ఎప్పటికైనా సాధ్యమగునని పత్రికా విలేఖరులు అనుమానించుచున్నారు. కాని, జర్మనుసేనలు కడపటిస్థలములకు చేరి నిలవగానే శీతకాలశ్రేణి ఏర్పాటుపడునని జర్మను అధికార నిపుణులు తెలుపుచున్నారు.

ప్రస్తుతం క్రిమియాయుద్ధచర్యలు ముఖ్యంగా గమనించబడుచున్నవి. రష్యనులు పెద్దయెత్తున చర్యలు జరుపుచు జయం పొందుచున్నారని జర్మనులు అంగీకరిస్తున్నారు. క్రిమియాలోనిసోవియటుసేనలు విమానసహాయంతో ఈరకేగట్టి స్థానరక్షణలను ఏర్పరచుకొన్నందున వాటిని జర్మను మెట్టసేనలు అక్కడినుండి తరిమివేయజాలవు. క్రిమియా పడమటితీరాలో యుపటోరియాలో రష్యనులు ఎక్కువగా దిగుచున్నారు. క్రిమియాలో అనేకచోట్ల కూడ దిగుచున్నట్లు మాస్కోవార్తలు సూచించుచున్నవి.

జర్మనులు సేనానాయకుని మరణము

బర్లిన్, జనవరి 7:—

డిసెంబరు మాసాంతమున తూర్పురంగమున బ్రాండెన్‌బర్గ్ డివిజను నాయకుడైన మేజరు జెనరలు జార్జిబాక్ సోవియటు మందుగనివల్ల హతుడయ్యెనని జర్మను వార్తా సంఘం తెలిపెను.

రష్యాలో 6-8 వేల

జర్మను విమానముల నష్టము

లండను, జనవరి 7 —

రష్యారంగమున గత జూన్‌నుండి జర్మను విమానములు 6-8 వేలమధ్య నష్టములైనవని లండనులో అంచనా వేయబడుచున్నది. ఉత్పత్తి, నష్టం దామాషా పరిగా ఉన్నట్లయితే జర్మను విమానబలము పడకుండా హెచ్చియుండేది కాని ఇప్పుడు జర్మను విమాన సంఖ్య తగ్గినది కొంతకాలమునుండి జర్మనీలో నిలవ జేసుకొని, నష్టములను భర్తీచేయుటకు తగినంతగా జరుగుటలేదు. జర్మను విమానబలము తగినంతగా లేకున్నందువలనే రష్యాలో జర్మను దండయాత్ర అపజయమందినదని జర్మనీలో సాకు చెప్పుచున్నారు.

జర్మను విమానస్థితి

జర్మను విమానములలో ప్రథమ శ్రేణికి చెందినవారిలో యూడవ వంతుకుపైగా ఇప్పుడు రష్యారంగమునను, 1/5 వంతు పశ్చిమరంగమునను ఉన్నవని అనుకొనుచున్నారు. ఈ పడమటిరంగ విమానములలో బ్రిటిషు విమానదాడులనుండి కొంత రక్షణగా నుండుటకుగాను 400-5 0 ఫైటర్లు అక్కడనే ఉంచవలసివచ్చుచున్నవి. మొత్తం విమానములలో 1/7 వంతుకు పైగా మధ్యధరా ప్రాంతమున నున్నవి. మిగిలినవాటిలో విశేష భాగము మధ్య జర్మనీలోనున్నవి. రష్యాలో దెబ్బతగిలినవి అక్కడికి తెప్పించబడెను. జర్మను విమానదళము బలిష్టమైనదిగాని, లిబియాలో బ్రిటిషువారిపై పనిచేయుటకును, అట్లాంటిక్ యుద్ధములో సహాయంచేయుటకును, రష్యాలో ఆకాశాధిపత్యమును సాధించుటకును తగినంతబలము లేదు. రష్యాలో ఆకాశాధిపత్యం సాధించగలిగియుంటే, శీతకాలం రాకమునుపే జర్మను దండయాత్ర జయమొందియుండును. మొదట్లోనే ఎక్కువసంఖ్యగా నున్నందువలన, వాతావరణ స్థితిపట్లను, జర్మను పరిశోధకులవల్లను రష్యను విమానదళము సాధించగలిగినది. కాని ముఖ్యకారణము, రష్యను విమానములు ఒక్కటేరంగమున, పనిచేయవలసియుండెను. అందులో మెట్టదండయాత్రను తిరుగగొట్టవచ్చే ప్రధాన కార్యం గానుండెను ఇప్పుడు దూరప్రాచ్యస్థితిని నిరుత్సాహంగానున్నది. కాని జర్మనీస్థితి చిక్కుగానున్నది. జర్మనీ ఒక్కటిగనక ఓడిపోతే, ఇప్పుడు మిత్రమండలిని ఎదిరించుచున్న ఇతర దేశములన్నీ పతనమౌతాయి. జర్మనులు తొత్తరక విమానములను బహుళంగా నే తయారు చేశారు. యుద్ధ ప్రారంభంలోనున్న రకాలతోనే యుద్ధము ముగిసేటలుమని వారు అనుకొన్నట్లున్నది.

చంగ్షాయుద్ధము

నగరమును వదలివెట్టినట్లు జపాను ఒప్పుకొనుట

మైలో, లాటోనదుల మధ్య తీవ్రమగు పోరాటము

6 వేల మంది జపానువారు హతులగుట

చైనాలో హూనాను రాష్ట్రంలో జపానువారు చంగ్షానగరమును ధ్వంసము చేసి అచ్చటి నుండి వెడలిపోయిరనియు, నగరమున కుత్తరమున చైనావారితో పోరుచున్నారనియు జపాను ప్రకటన తెలుపుచున్నది.

చైనా ప్రకటనలోని విశేషములు:— "చంగ్షా నుత్తరమున లాటోనదిని దాటుటకు ప్రయత్నించిన జపాను సేనలలో 6 వేలమంది మరణించిరి లాటో మైలో నదులమధ్య భీకరముగా యుద్ధము జరుగుచున్నది. మైలో నది చంగ్షాకు 50 మైళ్ల ఉత్తరమున నున్నది.

లాటోలోయాయునదులమధ్య 40 వేల మంది జపాను సైనికులు ఒంటరిగా చిక్కియిరి. కొంతమంది తప్పుకొని చైనీయులపైకి వచ్చుచున్నారు. ఇప్పుడు ఉత్తరమున మైలో నదివద్ద నున్న చైనా సైన్యాధ్యక్షులను దాటిపోజాలరు.

యోచో ప్రదేశములో 30 వేలమందిజపాను సైనికులు చిక్కుపడి, చంగ్షా ప్రదేశము పోజాలకయున్నారు.

మిత్రమండలి ప్రచార సంస్థ ఒకటి చైనాలో ఏర్పడినది. ఈ సంస్థలో బ్రిటిషు అమెరికను ప్రతినిధులు గలరు. చైనా ప్రముఖుడు ఈ సంస్థకధ్యక్షుడు.

మిత్రమండలికి చీనాసహాయం

(3 వ పేజీ తరువాయి)

ఉన్నవని చెప్పిన మీదట, పసిఫిక్ సైరృతి భాగములో స్థితిగతులు నిరుత్సాహము కలిగించుచున్నవి మొత్తముమీదజూచినచో ఆశాజనకముగానున్నవని ఆయన చెప్పెను. ఉత్తరోత్తర మిత్రమండలికి విజయము కలుగవలసినకాశములు పూర్తిగా కలవు. మెరుపుయుద్ధములో త్వరగా జయము పొందవలెనని శత్రువు ఆశించుచుండెను. కాని యిది కేవలము భ్రమయని స్పష్టముకాగలదు పసిఫిక్ యుద్ధములో కాలము చాలముఖ్యవిషయముగా నుండగలదు. సంతృప్తికి కారణము లేకపోయినను నిరాశకు కారణము లేదు ప్రపంచమునకు స్వాతంత్ర్యము చేకూర్చుటకుగాను 26 దేశములు కలిసి ఒడంబడిక చేసుకొన్నందుకు చీనా సంతోషించుచున్నది. కేవలము సంతోషిచుట మాత్రమే గాక చీనాప్రజలు శత్రువు నోడించు ప్రయత్నమును తగ్గింపక ద్విగుణీకృతము చేయుదురు. తమకంటె బలవంతులను వారిని ప్రతిఘటించి చీనా 54 నెలలనుండియు ధైర్యముగా యుద్ధము చేయుచుండెను. అపరపైనచో యీకను యింకాలము పోరాడుటకు చీనావారు సిద్ధముగా నున్నారు. ఈ యుద్ధములో చీనావారు సేర్చుకొనిన గుణపాఠముల వలన మిత్రమండలివారు లాభపడదగుదురు. తమకున్న సర్వస్వమును మిత్రమండలికి చీనా అప్పించుచున్నది.

చీనావారి కష్టము వృథాపోలేదు

స్వభావతః మహాక్రూరుడును, అన్నివిధముల చీనా కంటె బలవంతుడు నగు శత్రువును ఈ 4½ సంవత్సరములనుండియు ప్రతిఘటించుచు చీనావారు అమకష్టముల పడుచున్నను, స్వాతంత్ర్యస్థాపనకై స్వాతంత్ర్య కాముకులందరు సమముల గట్టు సమయము రాకపోదని ఆశించుచుండిరి. ఈ ఆశ నేటికి నెరవేరనదను సంతృప్తి మాకు కలదు. స్వాతంత్ర్యమునకై ప్రాణము లర్పించిన కోటానుకోట్ల చీనా ప్రజల కష్టము వృథా పోలేదను సంతృప్తి మాకు కలదు.

చాంగ్‌షా యుద్ధము

చాంగ్‌షా యుద్ధము విషయమై డా॥ కూగా రిట్లు చెప్పిరి:—

ఈ నగరము చీనా సైనికకేంద్ర మైనందువల్లనే పట్టుకు ప్రధానస్థాన మెనను జపానువారు ఈనగరమును పట్టుకొనదలచుటకు కారణము లుపేరు. కాంటన్-హాంకో రైల్వేను పట్టుకొని, ఆ రైల్వే మీద కాంటన్ నేపుకుండి మలయా యుద్ధరంగమునకు యుద్ధసామగ్రి వడిగా పంపవచ్చునను తలంపుతో వారు చాంగ్‌షా పట్టుకొనదలచిరి. ఈ పరిగతిని చీనావారు ముందుగానే కనిపెట్టి ముందుజాగ్రత్త పడెను. ఈ నగరమునకై జరిగిన పోరాటములో జపానుసేనలను మేము ఓడించితిమి. ఈ 4 మాసములలో ఈనగరమువద్ద జపానువారికి అపజయము కలుగుట కిది రెండవసారి. గత 3 సంవత్సరములలో నీ నగరద్వారముల వద్ద జపానువారు కలుగుట కిది 4 వ సారి. చీనావారికి కావలసినంత జనము కలదు. సహజసంపత్తి చీనాకు అపారముగా కలదు. ఇని మిత్రమండలికి చాల సహాయము గానుండును. చీనాసేనలకు గొప్ప యంత్రబలము లేకపోవచ్చును. కాని ధైర్య సాహసములయందును, తెలివితేటలయందును, యుద్ధరంగమున ప్రాణము లర్పించు ధీరత్వమునందును యెర్వరికిని చీనాసేనలు తీసిపోవు. చీనాసైనికులు చాల ఆరితేరినవారు. యుద్ధములో వారికి కలిగిన అనుభవము మరెవ్వరికిని లేదు. పిత్తులమారిశత్రువును ప్రతిఘటించుటలో చీనావారు పొందిన అనుభవమును, చీనామిత్రులు ఉపయోగించుకొని లాభపడదగుదురు.

బర్మా భారతీయులు

ఇండియా వచ్చుటకు అనుమతి యివ్వరు

బర్మాలో ఇండియా ఏజంటు ప్రకటన

రంగూను, జనవరి 6 —

మరల తెలియజేయువరకు బర్మాలోని భారతీయులు భారతదేశమునకు జరుగుటకు అనుమతి త్రుము లేమి సంగబడవు అని బర్మాలో ఇండియా ప్రభుత్వ ఏజంటు హెచ్చరించుచున్నారు ప్రకటించుచున్నారు దాని అర్థమును ఆయన క్రింది విధముగా వివరించుచున్నాడు: —

"స్త్రీలతోను, పిల్లలతోను, దుర్బలులను, అనుసరివారలతోను జరుగుచున్న పురుషుల ప్రవేశమునకు ప్రభుత్వమువారికి, ఓడకంపెనీకును తోడ్పడగలందులకై తదితర పురుషులకు తాత్కాలికముగా 'జెక్ ప్యాసేజ్ టిక్కెట్లి'చ్చుట ఆపవలెనని యిటీవల బర్మా ప్రభుత్వమువారు నాకాకంపెనీలన్నిటికి తత్తరువులు గావించియుండిరి ఆ ఉత్తరువులను నేను కాళముగా గొని స్త్రీలు దుర్బలులతో జరుగుచున్న పురుషులకు నేను టిక్కెట్లివ్వవచ్చునని సర్టిఫికేటివ్వబూనగంటిని ఇందువలన అన్ని తరగతులవారు కలకలందిగా నా కార్యాలయమువద్ద భారతదేశమునకు టిక్కెట్లిప్పించవలసిందని కోరుట ప్రారంభించెను. వాంఛనీయము కాని స్థితి అంతమొందించుటకును మహోద్రేకకరమైనస్థితి కలుగకుండ చేయుటకును, నా బాధ్యతను నేను నిర్వహింపనికమిషనరు పీలిచిన దనుచు బర్మాప్రభుత్వమువారికి తెలుపవలసివచ్చినదుకు దుఃఖించుచున్నాను.

బర్మాలోని ఇండియా ఏజంటు నైతికాన్నవ్యతాత్మలికమని ఢిల్లీలో కనుగొనగా తెలిసినది కోరినవారందరికి సర్టిఫికెటివ్వుటకు ఇండియా ఏజంటు నిరాకరించుటవలన బర్మాలోని అసలు భారతీయులెవ్వరు వెళ్లిపోవలులేదని అర్థము కాదు.

మహోద్రేకస్థితి కలుగకుండ చేయుటకు తానిట్లు చేయుచుండెనని ఏజంటు చెప్పిన మాటలకు అర్థము, శత్రుదాడులకు గురియగుచున్న రంగూనులో చాలమంది గుమిగూడుదురని తలంపబడుచున్నది.

బర్మా ప్రభుత్వ ప్రకటన

రంగూన్, జనవరి 7:—

బర్మానుండి భారతదేశ రేవులకు నడుపు స్టీమరులలో డెక్‌మీద (ఓడపైభాగము) ప్రయాణము చేయువారికి టిక్కెటివ్వుట మానివేయబడినది. ఐనను, రంగూనునుండి భారతరేవులకు యికముందు వెళ్లు నాల్గు స్టీమరుల పైభాగమున 100 కి 70 వంతులు స్థలము స్త్రీలకు పిల్లలకు ప్రత్యేకింపబడినది- అని బర్మా ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. (అ. ప్రె.)

బర్మాలో నష్టపడినవారికి సహాయము

రంగూన్, జనవరి 7:—

బర్మాలో విమానదాడులవలన నష్టపడినవారి సహాయార్థము రాజప్రతినిధి 5 లక్షల రూపాయలు, న్యూఢిల్లీయందలి డిఫెన్స్ సర్వీసెసు హెడ్ క్వార్టర్సువారు ఘండువారు 5 వేలు విరాళములు పంపినట్లు రంగూను గవర్నరుభవనమునుండి ప్రకటింపబడినది.

(అ. ప్రె)

తమిళనాడు

కాంగ్రెసు కార్యవర్గం

మదరాసు, జనవరి 8:—

తమిళనాడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ నేడుదయం కామరాజనాడారుగారి అధ్యక్షతను సమావేశమయి, బార్డోలీలో కాంగ్రెసు వర్కింగుకమిటీ కానించినతీర్మానమునకు హర్షము తెల్పుచు ఏకగ్రీవంగా ఆమోదించబడెను.

గాంధిగారి ప్రకటన ననుసరించి యీ రాష్ట్రంలో సత్యాగ్రహం నిలుపుచేసియ్యాలనియు, జిల్లా సంఘములన్నియు యుద్ధం గూర్చి ప్రజలలో భయం పోగొట్టుటకు ప్రయత్నించవలెననియు తీర్మానించబడెను.

మదరాసు కాంగ్రెసు

శాసనసభ్యులసమావేశం

బార్డోలీ తీర్మాన చర్చ

మదరాసు, జనవరి 8 —

మదరాసు కాంగ్రెసు శాసనసభ పార్టీ సభ నేడుదయం 12-30 గం హిందీప్రచార కార్యాలయమునందు సి రాజగోపాలాచారి గారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను 180 మంది సభ్యులలో సమారు 121 మంది హాజరయ్యిరి గౌ॥ సాంబమూర్తిగారు, వార్కిరిగారార్లుతస్వ తక్కిన ప్రాతమంత్రులను, కొండా వెంకటప్పయ్య పార్లమెంటరీ కార్యదర్శులను ముఖ్యులను సభ్యులందరును హాజరయ్యిరి. డిటెన్యూలుగా జైలులో నున్నందున కళా వెంకటరావు, అబ్దుల్ సహీనూనుగార్లు రాలేదు. తమిళ కాంగ్రెసు సంఘాధ్యక్షులను కామరాజ నాడారుగారు ప్రత్యేకాహ్వానమపై వచ్చిరి.

18 నెలలకు పూర్వం సభ జరిగిన తరువాత రామనుమీనన, యాకూబు హుస్సేన్ శాస్త్రి సుందరరావు, ఎం. రంగస్వామి అయ్యంగారు, అలగన్నచెట్టి, ఎక్. సుబ్బరాజుగార్లు చనిపోయిరి.

కేంద్ర శాసనసభ్యులలో, కాంగ్రెసువారు గాంధీబాయి, సుబ్బరాయన్, సామి వెంకటాచలం చెట్టి, అనంతశయనం అయ్యంగారు, కె సంతానం, సత్యమూర్తి ఆడిగై, అవినాశలింగంగార్లు వచ్చియుండిరి. సి. రాజగోపాలాచారిగారు 1½ గంటసేపు బార్డోలీతీర్మాన ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించినను, నడుమ కొందరు సభ్యులు వేసిరనియు, తకువారి ప్రశ్నలకు రాజగోపాలాచారిగారు సమాధానములకు ప్రత్యుత్తరంగా, ప్రభుత్వమువారికి కాంగ్రెసు లొంగిపోయినట్లే బార్డోలీ తీర్మానంవలన ఎంచవచ్చునియు, కాంగ్రెసు సూచలకు ప్రభుత్వంవారు రంగీకరించి దేశరక్షణ కార్యములు కాంగ్రెసు చేయుటకు సమకట్టవలెనియు ఆధారమేదనియు ప్రశ్నించినట్లు తెలియుచున్నది.

ఆహింసాసిద్ధాంతికుల గూర్చి చర్చజరిందనియు తెలియుచున్నది. 3 గం ఫలహారములకు లేచిరి.

కొండా వెంకటప్పయ్యగారు తానుగా ధిమహాత్ముని అనుసరింతునని చెప్పిరి. బి గోపాలరెడ్డిగారు, రంగయ్యనాయుడుగారు బార్డోలీ తీర్మానము ను బలపరచుచు మాట్లాడినట్లు తెలియుచున్నది.

కాంగ్రెసు: ముస్లిములు

సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయము

మదరాసు, జనవరి 7:—

ఓరియంటు ప్రెసువిలేఖరి యీనాడు యిక్కడ సి. రాజగోపాలాచారిగారి ముస్లిం సమస్యనుగురించి అడుగగా రాజగోపాలాచారిగారిలాగు సెలవు చెప్పారు:—

"కాంగ్రెసువారు ముస్లింలీగువారు కలసి చర్చించవలెను. సమాధానం పరస్పరపోతేని స్పష్టముగ నైన పరిష్కార పరిష్కారము నకు రెండు పార్టీలవారు అంగీకరించవలెను. కాంగ్రెసువారు ముస్లింలీగువారు కలసి ఆలోచించదానికి ముందుగా కాంగ్రెసువారు యుద్ధంలో దొరతనంవారికి సహాయంచేయడంవిషయం నిర్ధారణ కావలెను. ప్రధాన సమస్యలనుగురించి యుద్ధం ముగిసిన తరువాత చర్చించవచ్చునని భాగతముస్లింలీగు కార్యసంఘంవారు చేసిన తీర్మానమును నే నామోదిస్తున్నానని యిదివరకే ఒక ప్రకటన చేశాను. ఇప్పుడు బ్రిటను దొరతనంవారు వెంటనే ప్రభుత్వాధికారమును పూర్తిగా ప్రజలకు వశపరచవలెను.

మదాసు ప్రభుత్వం

సప్లిమెంటరీ బడ్జెటు

మద్రాసు, జనవరి 8:—

1941-42 సంవత్సరములో అదివరలో బడ్జెటులో యేర్పాటుచేసినవ్యయము గాక అదనపు వ్యయము నకు గాను సప్లిమెంటరీ వ్యయపత్రమును గవర్నరుగారు 1935 చట్టం 93 వ సెక్షను క్రింద తమకు సంక్రమించిన అధికారరీత్యా వివరములతో ప్రచురించి.

వ్యయాంశములు రాష్ట్రాధికారులకును, న్యాయ, విద్యా, వైద్య, ప్రజారోగ్య, సహకార శాఖలకును, సివిలు పనులకును, విద్యుచ్ఛక్తి, పెన్షనులు, పారిశ్రామిక శాఖలకును జెందియున్నవి.



శుభ్రమైనది
రక్షణ ప్రదమైనది
పోడిమికలది
Glaxo
సులభముగా తయారుచేయవచ్చును.
గ్లాక్సో
ఉష్ణప్రదేశములలో పిల్లలకు శ్రేయస్కరమైనది.

నిరుద్యోగసమస్య పరిష్కరింపబడినది

మంచి అభివృద్ధి, క్రమపరిపాలన, నిశ్చలమైన ధరావరులు, సమస్త సౌకర్యములుగల జీవితభీమా కంపెనికి ఆంధ్రదేశమందంతటా ముఖ్యకేంద్రములందు మంచి పలుకుబడిగల ఏజంట్లు కావలెను. సత్వర అభివృద్ధి, ధారాళమైన మర్తులు.

ది ట్రస్టు ఆఫ్ యిండియా ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, పూనా.

వివరములకు:—కె. వి. సుబ్బయ్య, చీఫ్ ఏజంటు
యస్. బి. నెం 38 రు. మున్సిపల్ మార్కెట్టు, బెజవాడ.

మద్రాసు హార్డు కోర్టు సెన్నిస్ (టెన్నిస్)
ఓపెన్ చాంపియన్ షిప్పు
ఏ. ఐ. యల్. టి. అసోసియేషన్‌కు సంబంధించినవి
ఎం. పి. యల్. టి. అసోసియేషన్‌వారి యాజమాన్యమున
1942 జనవరి 15 నుండి 25 వరకు ఎం. యు. టి. సి. లో జరుగును.
ఈవెంట్సు: పురుషులు సింగిల్సు, స్త్రీలు సింగిల్సు
" డబుల్సు, " డబుల్సు
ఎం. పి. యల్. టి. ఏ. ప్లేటు
గౌస్ మహమ్మద్, ఇష్తికర్ అహ్మద్, ప్రేంపాండి, ఇస్రాన్ హుసేన్, మక్ మోహన్, లామా (బర్మా) మరియు దక్షిణయిండియాలోని సుప్రసిద్ధ ఆటగాండ్రు అనేకులు పాల్గొనుచున్నారు.
ప్రవేశములు జనవరి 10-వ తేదీతో ముగియును.
వివరములకు:—ఎం. రామారావు, బి. ఏ. బి యల్. ఆనరరీ సెక్రటరీ.
పో. బా. 1242: మద్రాసు. ఫోన్: 3616.

మదరాసు టెన్నిసు పందెములు

మదరాసు, జనవరి 8:—

మదరాసు రాష్ట్రపులాను టెన్నిసు సంఘంవారు ఏర్పాటుచేసిన 1942 టెన్నిసు పందెములు (హార్డుకోర్టు) యీనెల 15 నుండి 25 వరకు జరుగును. ఇందు వృత్తిగా టెన్నిసు ఆడేవారు గాక, తక్కిన వారంతా స్త్రీలు, పురుషులు పాల్గొనవచ్చును. అభ్యర్థులు ప్రవేశరుసుములతోగూడ గౌ॥ కార్యదర్శికి జనవరి 10 తేదీలోగా పంపవలెను. వరములకు నిబంధనలకు గౌ॥ కార్యదర్శి ఎం. రామారావుగారు, ఎం. పి. ఎల్. టి. ఏ ఆంధ్ర ఇన్సూరెన్సు భవనం, మదరాసు అని వ్రాయవలెను.

కమిషనరు పుల్లారెడ్డిగారు భయంలేదనుట

మదరాసు కార్పొరేషను కమిషనరు ఒ పుల్లారెడ్డిగారు విలేఖరి సందర్శింపగా, మదరాసు నగరాని కేమయిన ప్రమాదం సంభవించితే ప్రజలరక్షణకు తగు ఏర్పాటులన్నియు సిద్ధంచేసియుంచబడినవనియు, గవర్నరుగారు యిటీవల తెలిపినట్లు ప్రస్తుతం ప్రజలు భయపడుటకు ఎట్టికారణం అనుపదనియు చెప్పిరి. నగరం సర్వీసులు సౌకర్యాలకై యున్న కట్టడములు కొనసాగుచునే యుండుననియు, విమానదాడి వచ్చినచో వాటికి ప్రత్యామ్నాయపు యేర్పాటులు గూడ జేసియున్నామనియు తెలిపిరి. జంతు ప్రదర్శన శాలలో అడవి మృగాలనుండి దాడి సందర్భమున ప్రజలకు హాని కలుగకుండు ఏర్పాటులుగూడ చేయబడినవిరి. ఇంతి త్వరలో యీ నగరానికి టి ప్రమాదం నూటి పడలేదని రిటైరుగారి మిషనరుగారు తెలిపిరి.

మీబిడ్డ ఆరోగ్యవంతునకు తల్లిపాలే అవసరము

పండితి నోరి రామశాస్త్రి వారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

డాక్టరు వరదరాజులు నాయుడుగారి కార్యక్రమం

మదరాసు, జనవరి 7:—

డాక్టరు వరదరాజులు నాయుడుగారివద్దనుంచి యీవార్త తాత్కాలార్థ వచ్చింది. ఆయన యీ తరుణంలో సావర్కరుగారివద్ద వున్నారు. మదరాసు యెప్పుడు వచ్చేది తెలియదు. (అ. ప్రె.)

కలెక్టరులసభ జరుగుట

మదరాసులో యీ నెలలో జరుగవలసి యుండిన కలెక్టరులసభ యీ వత్సరం జరగదు. కలెక్టరులు ప్రస్తుతపరిస్థితులలో తమస్థానములు విడువరాదని అధికారులు నిశ్చయించిరి.

నిరసిడికేటు ఎన్నిక

ఆంధ్రవిశ్వవిద్యాలయం సిండికేటు సభకు సెనేటు నుండి టి. రామచంద్రారెడ్డిగారు ఎన్నుకొనబడిరి. వీరు జనవరి 9 నుండి యూజేండ్లు సభ్యులుగా నుండుదురు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.

లండను మార్కెట్టు

(యూ. ప్రె. టెలి)

లండను, జనవరి 7.—

యూజువెల్టు ప్రకటన స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారాన్ని ప్రోత్సహించెను. ముఖ్యవాటాలన్నలు బాగాయుండెను. నూనెల ధరలు అభివృద్ధిగాంచెను. గిల్టు ఎడ్జింగు స్థిరంగానుండెను. వారిశ్రామిక వాటాలంకు గిరాకియుండెను. దక్షిణ అమెరికా రైలుపట్టాల బాండ్లు, కాఫర్సుకు కూడా గిరాకియుండెను.

విదేశ ధరలు

(యూనిక్ ప్రత్యేకపరిశీలన్)

లండను వెండి బంగారు

లండను, జనవరి 7.—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
[illegible]	23-1/2	23-1/2
బౌన్సు బాలీ బంగారు హా	8.8	8.8

లండను స్టాక్ మారకము

జనవరి 7

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	8½% హా 68½	68½
కాన్సోల్సు	2½% 82 11/16	82-3 4
నిక్షేపనులలోను	3½% 107-1/8	107-3/16
బంగారపత్రములు	8½ 105/-	105½
లండనులోన్	4% 14-7/8	15/-
విక్టరీబాండ్లు	4% 4½	4½
చార్టర్డు బ్యాంకు ఇ	& సి. 7/-	7/-
ఈస్టరను బ్యాంకు	హా 4½	4½
హాంగ్ కాంగ్ ప్యా గేబ్యాంకు	64/-	64/-
సేమలో బ్యాంకు ఆఫ్ ఇండియా	31/-	31½

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 7.

	మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
జనవరి 1942	17.54/17.54	17.47/17 47
మార్చి	17 84/17.85	17.82 17 82
మే	18.01/18.01	18 00/18 01
జూలై	18.07/18 07	18.08/18 09
అక్టోబరు	18.17/18.17	18.18/18.18
డిసంబరు	18 20/18.20	18.20/18.20
మధ్యధరకను హాజరు	19.23	19 23

March (Highest) 17.92 at 10 12
(Lowast) 17 80 at 11.03

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జనవరి 7: —

జనుకటి ముగింపు నేటి ముగింపు

టి. న్యూయార్కు లండనుమీద 4.03½ 4 03½

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 7:

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు ప్రకటించిన ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
లోకల్ (జూన్ తరువాత-మే 1942)		211 0-0
,,	జూలై-ఆగస్టు	215-4-0
కంబోడియా	(డిసంబరు-జనవరి)	190 0-0
,,	(మార్చి-1942)	168-4-0
,,	మే	165-8-0
ఫర్గాన్	(డిసంబరు-జనవరి)	128-8-0
,,	(మార్చి-1942)	130 4 0
,,	మే	131-12-0
లోకల్ ఏప్రిల్-మే	అత్యధికధర	212 0-0
,, ,,	అత్యల్పధర	207 8-0

దూదిధర మందంగా ప్రారంభమై మరింత తగ్గెను. తరువాత కొంతవ్యాపారం జరుగుట చేత ధర పెరిగినిలుకడతో ముగిసెను.

బొంబాయి ఎక్సుచేంజి

బొంబాయి, జనవరి 7:—

మారకము

తంతిద్వారా (తయారు)	షి 1/5-31/32
డిమాండు బ్యాంకి బిల్లు	షి 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-1/4
నిలుకడ	32¾ టు 32¾

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ ½%

బంగారు వెండి ధరలు

బొంబాయి, జనవరి 7:—

టంకశాలబంగారు తయారు	రు 1-కి	47-14-0
మొదటి వాయిదా (డ్యూటితో)		47-10-0
రెండవ వాయిదా	,,	47 2-0
వెండి 100 తులములకు తయారు		70-11-0
మొదటి వాయిదా (డ్యూటితో)		64-11-0
రెండవ వాయిదా	,,	64-12-0
పసరను	1-కి	32-5-0

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు

సంఘ సభ

రేపు బెజవాడలో జరగదు

మదరాసు, జనవరి 7:—

టి. ప్రకాశంగారు, అధ్యక్షులు యిట్లు వ్రాస్తున్నారు:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తల సభ 9 తేదీన రాష్ట్రీయ మహాసభ 10 వ తేదీన బెజవాడలో రేపు జరుగవు. 15 వ తేదీన జరుగును. ఆవూరిలో అల్లరులు జరుగుచున్నందున 144 సెక్షను ఉత్తరువు ప్రకటించినందున, యీమార్పు జరగింది. ఆహ్వానింపబడిన వారు రేపటికి రానక్కరలేదు.

నేలం నేతవారికి సహాయం

నేలంలో చేతిమగ్గాల పనివారికి నూలు సప్లయిచేసి వారు నేసిన వస్త్రములు ధర యిచ్చి కొనుటకు ప్రభుత్వంవారు బజారు కేంద్రములను స్థాపించవలసిన పనిలేకుండా యున్నవారికి పనికల్పించి, కరవుసమయందు లభించునంతకూలి వారికి యిచ్చుటకు యీ వుద్దేశించబడింది. ఆ వస్త్రములను ప్రభుత్వంవారే విక్రయింతురు. ఒక డివిజ్యుడ్ మజిస్ట్రీరు, సహకారసంఘముల ఇన్సెక్టరులు 10 మంది యీ కేంద్రములను నడిపింతురు. నూలుసప్లయికి పెండెంటులు జనవరి 10 తేదీలోగా కోరబడెను. నూలు రాగానే పని ప్రారంభించబడును. ఈలోగా యిదివరకు చేస్తున్న సహాయం చేయబడును.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 6.—

బొంబాయి షేర్ మార్కెటు ఫార్వర్డు సెక్షను యీవారం మూయబడెను.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

జనవరి కలకత్తా 7:—

మార్కెటులో వ్యాపారస్థితిలో మార్పు లేకుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు స్థిరంగా నేయబడెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జనవరి 7.

గోధుమలు	(మే)	రూ 6-14 0
అపరిశెగింజలు	(మే)	రూ 9 5 0
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ 48-12 0

(అ. ప్రె.)

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 7:—

షీటు రబ్బరుపెల్ల చాప 56 సెంట్లు. క్రేప్ 57 ,,

నిన్నటి ముగింపు వెలలు ఆవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ 45/50

కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 450/00 (నామకం) (అ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 8.

(651 పౌండ్ బాగ్ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)	
మెషిన్ పవ్వ ఆఫీసురకం	32-0-0 32-12-0
ప్లానిక్ రకం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌండులు గలది 1-కి) తెల చెక్కురకం	62-0-0
గోటరీ	63-0-0 66-0-0
క్రష్డ్ పిల్లరీ	
పెంకాయనూనె కాండి టిన్నాంగ్ 500 పౌండులు గలది చెల కొలంబో	83-0-0

ఆముదము (నిలో డిలెగరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌండులు గలది

1-వ రకం	81-0-0

చక్కెర ధరలు

ప్యారీ	స్టాకులేదు
కాన్పూరు	32-14-9
ఉయ్యూరు	స్టాకులేదు
పామర్లకోట	32-14-0

వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 8:

పసరను	1-కి (టోకుధర)	32. 5-0
పసరను	1-కి (చిల్లరధర)	32 5-6
మింటు బార్ గోల్డు తులి	1-కి (రెడి)	47 5 0
,, ,,	(వాయి)	47-7-0
గోల్డు బిస్కాపా తులము	1-కి	46 14.0
నీటు వెండి తులము	100 (రెడి)	70-12-0
వెండి ,,	(వాయి)	64-12-0
వెండి తులం	1-కి	0-11-6

మదరాసు రేడియో

10-1-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం 211 మీటర్లు 41-2 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగు వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. వర్తమాన విషయాల ప్రసంగం, వేదా సంగీతం. 8-0 గం. ఆనందాశ్రమం రికార్డులు. 8-15 గం ఆంగ్లమున వార్తలు. 8 25 గం. శ్రీమతులు రాజం, సరస్వతి (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ యస్. బి. డింకరరావు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం. (తెలుగు) 2-0 గం తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. పిల్లలకై ప్రసారం. (తమిళం) 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (ఇంగ్లీషు) 4-30 గం యూరోపియను సంగీతపురికార్డులు. 5 0 గం. హెచ్. యం. వి. మదరాసు స్ట్రూడియో ఆర్కెస్ట్రా 5-45 గం శ్రీమతులు రాజం, సరస్వతి (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రోతలనుండి లేఖలు. 6-15 గం. "యుద్ధగతి" తెలుగువాటిక. 6-30 గం. హెచ్. యం. వి. మదరాసు స్టూడియో ఆర్కెస్ట్రా 7-0 గం. "అష్టభాగ్యనుండి అబదాన్ వరకు" (తెలుగు ప్రసంగం.) 7-10 గం. శ్రీమతులు రాజం, సరస్వతి (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ మహారాజపురం విశ్వనాథయ్యరు (గాత్రం) 8-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 8-20 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. బి. బి. సి. వార్తలు. 8-45 గం. ఇంతవరకు జరిగిన రంజీట్రోఫీ క్రికెటు ఆటలవివరణ 8-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10-0 గం. నుండి 87.84 మీటర్లు. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్ల లోపలె. 5-45 గం. విరామం.

87-84 మీటర్లు.) 6-0 గం నుండి 7-45 గం వరకు 211 మీటర్ల లోపలె. 7-45 గం. శ్రీ యస్. బి. డింకరరావు (గాత్రం) 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్ల లోపలె. 9-30 గం. యూరోపియను సంగీతం. 9-45 గం. నుండి 9-55 గం. వరకు 211 మీటర్ల లోపలె. 9-55 గం. యూరోపియను సంగీతం. 10 30 ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

వ ప్రసారం (896 మీటర్లు.) ఉదయం 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యస్. వెంకటరం అయ్యరు (ఫిడేలు) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. వైకుంఠం అయ్యరు (ఫిడేలు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం శ్రీమతి కమలాంబాళ్ (గాత్రం) 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీమతి కమలాంబాళ్ (గాత్రం) 5-45 గం. తిరుమోషి విలక్కం (శ్రీ ఏ. భూవరహాన్ పిల్లై) 5-50 గం. భజన. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. మదరాసులోపలె. 7-0 గం. తమిళమున గ్రంథపఠనము 7-15 గం. తాళవాద్య కచ్చేరి. 7-30 గం. ప్రకటనలు. వర్తమానవిషయాలు. 7 45 గం. తమిళమున వార్తలు. 8.0 గం. మదరాసులో పలె. 9-15 గం. నారాయణ అయ్యంగారు గోటువాద్యం రికార్డులు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10 0 గం. ముగింపు.

కార్మికవ్యయము

మదరాసునగరంలో కార్మికుల జీవితవ్యయం జనవరి 3 వ తేదీతో అంతమయ్యే వారమునందు, సూచనసంఖ్య 118 గలదు. గతవారంకన్న మూడు పాయింటులు తక్కువ. బియ్యం, పప్పు, నూనె ధరలు తగ్గినవి. ఇవు డిసంఖ్య నవంబరు మాసంతో సరిగానుంది.

మంగళగిరి పంచాయతీబోర్డు రద్దు

గుంటూరుజిల్లాలో మంగళగిరి పంచాయతీ బోర్డు ఏడాదివరకు రద్దుచేసినట్లు యీవారం గెజిటులో ప్రకటించబడెను.

మూంబయి పైదాపేట స్టేషనుల మధ్య 35 సం॥ పు రు షు నిశ్చేతనముగాయములతో గూడ రైళ్ళేలెను ప్రక్కన పడియుండెను. రైలుక్రింద పడెనని పంచాయతీనిర్ణయం జరిగెను.

స్థానిక వార్తలు

కార్పొరేషను ఉచిత పఠనాలయం

చిపాళులో సి. యస్. కృష్ణస్వామి రోడు నెం 131/133 గృహమందు జనవరి 10 వ తేదీ సాయంకాలము 5 గం॥ కార్పొరేషను ఉచిత పఠనాలయం తెరువబడును.

గవర్నరుగారి యుద్ధనిధి

మదరాసు గవర్నరుగారి యుద్ధనిధి 7 వ తేదీన రూ 9,955-5-1 వసూలయి దీనితో మొత్తం రూ 1,80,22,165-2-11 అయింది.

పరీక్షల మార్పు

మదరాసువిశ్వవిద్యాలయంవారి బి. ఎస్. ఎస్. సి. డిగ్రీ, బి. వి. ఎస్. సి. డిగ్రీ పరీక్షలు జనవరి 15 వ తేదీన కాక 19 వ తేదీన ప్రారంభమవునని అధికారులు ప్రకటించుచున్నారు.

మదరాసునుండి వెడలిపోవుట

మదరాసునుండి ప్రజలు దినదినంఎక్కువమంది వెళ్లిపోతున్నారు. 7 వ తేదీ రాత్రి ఎగ్మూరుస్టేషనులో రైళ్లకు ఎక్కువపెట్టెలు కట్టిరి. ఉదయం రైళ్ళలోకూడా చాలమంది వెళ్లిపోయిరి. సెంటలు స్టేషనులో గూడ అట్లే యున్నవి. నిన్న స్కూలుపిల్లలు చాలమంది వెళ్లిపోవుట అగుపడెను.

విమానాలు దిగేస్థలాలు

ఈ రాష్ట్రమునందు విమానాలు దిగుటకు గల మైదానములను తీసుకొని మరమ్మత్తు చేసియుంచుటకు రాష్ట్రప్రభుత్వంఖర్చుచేయ నిశ్చయించుకొనెను. ఇండియా ప్రభుత్వం రక్షణశాఖవారు దీనికి ఆమోదించవలసియుంది. కోయంబత్తూరులో మునిసిపాలిటీ జాగా కొన్నారు. విజయనగరంజాగాన్ని స్థలం తాత్కాలికంగా తీసుకొని మరమ్మతు చేయించిరి.

బండ్లకు లైసెన్సులు

మదరాసు, జనవరి 7:—

మదరాసు కార్పొరేషను కమిషనరు యిట్లు ప్రకటిస్తున్నాడు:—

చెన్నపురిలో అద్దెకునడిచే బండ్లకు, స్వంత లైసెన్సర్లకు, యితర బండ్లకు యీ అర్థరాత్రి లైసెన్సులు లేకపోయినయెడల అట్టి బండ్లను జనవరి 16 వ తేదీ తరువాత కార్పొరేషను ఉద్యోగులు నిబంధనల ప్రకారం జప్తు చేయగలరని యిందుమూలమున తెలుపబడుచున్నది.

హిందూస్థానీ పోటీపరీక్షలు

మదరాసు ప్రభుత్వంవారి స్కీముప్రకారం పాఠశాలలలో 1,2,3 ఫారాలలో హిందూస్థానీ చదువుచున్న విద్యార్థులందరికి మార్చి 14 వ తేదీన పోటీపరీక్షలను దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు యేర్పాటు చేయుచున్నారు. విద్యార్థులు తమపాఠశాలల హెడుమాస్టరులద్వారా 0-4-0 రుసుముతో గూడ దరఖాస్తులు పంపవలెను. పరీక్షలలో ఉత్తీర్ణులయిన మొదటి మార్కుకి రూ 50; 30; 20; బహుమతులుసంగబడునని దక్షిణ హిం. ప్ర. సభవారు తెల్పుచున్నారు

కీ॥ శే॥ శ్రీరాములునాయుడు గారు

మదరాసు కార్పొరేషను సభ్యుడు మంగళవారం సమావేశము యినపుడు కె. శ్రీరాములునాయుడుగారి మరణమునకై విచారం తెల్పుచు తీర్మానించబడెను. శ్రీరాములు నాయుడుగారు కార్పొరేషనుకు చేసిన సేవను కొనియాడుచు, వారి మరణమునకై విచారం తెల్పుచు, వారికుటుంబమునకు సానుభూతి తెలుపవలసినదిగా మేయరును కోరుచు, అబ్దుల్ హమీదుఖానుగారు తీర్మానం ప్రతిపాదించిరి. వారు పురవాసుల సౌకర్యముల కొరకెంతయు పాటుబడిరి. మంచిస్నేహభావం కలవారని హమీదుఖానుగారు తెలిపిరి. కె. వెంకటస్వామినాయుడుగారు తీర్మానమును బలపరచిరి.

ఆర్. డబ్ల్యు. తియబొల్డుగారు మాట్లాడుచు శ్రీరాములునాయుడుగారు స్వయంకృషివల్లనే పైకి వచ్చిరనియు, వారిమరణంవలన మదరాసునకు లోటే కలిగెననియు చెప్పిరి.

జి. శల్వపతిచెట్టిగారు, గద్దె రంగయ్యనాయుడుగార్లు మాట్లాడిన తరువాత కమిషనరుగారు పన్యసంచుచు శ్రీరాములు నాయుడుగారు గౌరవనీయులను దొడ్డగారనునిరి. అతని చావువలన కార్పొరేషనుకి చాలనష్టం కలిగెనని మేయరుగారు రనిరి.

సభ్యులందరు నలచుకొనుచుండగ తీర్మానమంగీకరించబడెను.

ఇంద్రధనుస్సు చీర

ఆంధ్రఖద్దరు ప్రాశస్త్యము

విజయనగరం మహారాణి ప్రశంస

విజయనగరం, జనవరి 8:—

అఖిలభారత చరఖాసంఘం, విజయనగరం శాఖవారు విజయనగరం పేడవేజరు మహారాణీగారికొరకు, ఇంద్రధనుస్సురంగులు గల పన్నెండునూలు చీరను నేయించి యివ్వగా ఆమె సంతృప్తి చెంది వారికిస్యీయా దిగువరీతి వ్రాసిపంపెను:—

ఖద్దరు అందరికి ఉపయోగపడే వస్త్రము. ఎవరెంత యివ్వగలిస్తే ఆ ధరలోనే తయారు కాగలవస్త్రములు కద్దరు వస్త్రములు. నేను నాకు నచ్చిన చీరలను ఆంధ్ర ఖద్దరు శాఖవారిచే చెప్పి నేయించుకొనుచు, వారికిచాల సహకరించితిని. అట్టిదొక టీ ఇంద్రధనుస్సు చీరను నేయించి యివ్వగలరని నేను నమ్మి వారికి నేయమంటిని. దానిని పూర్తి చేయుటకు నేతగాండ్రకు ఆరు నెలలు పట్టినది. అంతకుముందు ఉంగరములో దూరి పోగల చీర నొకటి వారు నాకు నేసి యిచ్చిరి. ఆంధ్ర నేతగాండ్ర పనితనం నేర్పు యీ చీరలు ప్రకటించుచున్నవి. తగిన ప్రోత్సాహం వుంటే యీ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందగలదని నేను సగర్వముగ చెప్పగలను." (సం. లలితకుమారి దేవి.)

ఆంధ్రమహాసభ

గుంటూరుజిల్లా స్థాయిసంఘ సభ్యుల సమావేశం

ఆంధ్రమహాసభ. గుంటూరుజిల్లా స్థాయి సంఘ సభ్యుల సమావేశము, ఆదివారం ది 11-1-1942 బాపట్లలో 4 వ గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘమువారి కార్యాలయములో సాయంత్రం 2 గంటలకు జరుగును గాన సభ్యులను తమరు దయచేయ కోర్తాను అని కార్యదర్శి గరికపాటి సేతుమాధవరావుగారు వ్రాయుచున్నారు:—

కీ. శే. బి. యన్. శర్మగారు

అనంతపురము, జనవరి 6:—

అనంతపురములో ప్రఖ్యాతిన్యాయవాదులలో నొకరుగనుండిన శ్రీ బి. యస్. శర్మ బి. ఎ. బి. యల్ గారు నిన్నరాత్రి సుమారు రెండు గంటలపుడు మరణించిరి. వారు మూడు నాల్గురోజులక్రిందటివరకు ఆరోగ్యముగా నుండి రెండు మూడు రోజుల జబ్బుతోనే కాలధర్మమునొందిరి. వారికి సుమారు 50 సంవత్సరముల వయసు. ముగ్గురు కొమార్లు, ఒక కూతురు గలరు. (స్వ. వి.)

రష్యను పురోగమనం

లండను, జనవరి 6:—

లెనిన్గ్రాడు చుట్టుప్రక్కలను కరేలియను భూసంధివద్దను రష్యను పురోగమనము సాగుచున్నదని మాస్కోనుండి వార్తవచ్చినది.

డిటెన్యూల విడుదల జేయవలెను

చీరాల సభలో తీర్మానము

చీరాల, జనవరి 6:—

నిన్న సాయంకాలము తిలకు మైదానములో శ్రీయుత బూదరాజు నరసింహారావు పంతులుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగెను. అందు శ్రీయుత గద్దంటి శేషయ్యగారు అధ్యక్షులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సింహావలోకనము చేసి జయిళ్లలో యింకను మ్రగ్గుచున్న రాజకీయ ఖయిదీలను అకారణముగ విచారణలేకయే జయిళ్లలో నున్నిర్దుచున్న శ్రీయుత వావిలాల గోపాలకృష్ణయ్యగారిని తదితర డిటెన్యూలను వెంటనే వదలి వారి సుహృద్భావమును పెల్లడి చేయవలెనని ప్రభుత్వమువారిని కోరువారా ఉపన్యసించిరి. పై విధముగా తీర్మానములు గావింపబడి సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. (స్వ. వి.)

గ్రామ స్వరాజ్యం

మదరాసు, జనవరి 6:—

శ్రీ టి. ప్రకాశంగారి సంపాదకత్వమున వెలువడుచున్న గ్రామస్వరాజ్యమను ఆంగ్ల, ఆంధ్ర, తమిళ వారపత్రికలు, త్రిభాషీసంఘంగ నాడు కాక యీ సెలాఖరున వెలువడునని వారు తెల్పుచున్నారు.

డిటి న్యూ — డే

జనవరి 10 వ తేదీ సభలు జగిత్యాలిటెన్యూడేగా నిర్వర్తించవలెనని, ఆంధ్రరాష్ట్రైతు సంఘ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు వ్రాస్తున్నారు. డిటెన్యూల కేసులను బహిరంగ విచారణ చేయవలెనని కోరవలసి యీ సభ జరపటంలో ఉద్దేశమని వారు ప్రకటించుచున్నారు.

నిజమయిన స్వదేశీ

ఈ మీ దేశములో సుమారు పదిలక్షల ఎకరములలో పెరిగినది; మీ దేశీయులు దాదాపు పదిలక్షలమంది కాయకష్టముతో పండించి తయారుచేసినది! టీ నిజముగా స్వదేశీ వస్తువు. ఇప్పుడు టీ ఈ విశాల దేశములో నివసించు అనేక కోట్లమందికి - యువకులకు వృద్ధులకు, శ్రీమంతులకు, పేదలకు, అందరికిని-సర్వసామాన్యమయిన పానీయమయినది. మీ జాతీయ పానీయమును విడువక త్రాగుచుండుడు.

శుద్ధమయిన వేడినీరు. కొంచెము వేడిచేసిన శుద్ధమయిన పాత్ర. ఒక స్పూన్ టీ యొక్కక్కరికిన్ని మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలో వేసి బాగుగా మరుగుచున్న నీటిని వేయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇండియన్ టీ

సర్వసామాన్య పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK14

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది

LIPTON'S

LIPTONS WHITE LABEL TEA

ఉత్తేజకరమైనది నేదదీర్చును

జాగ్రత్త, తెల్లని లేబిల్ అండ్ టీ కంటైనర్

IKK 528

సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా లిమిటెడ్.

స్థాపితము: డిసెంబరు 1911. ప్రధానకార్యాలయము: బొంబాయి.

అనుమతిపొందిన మూలధనము	రు 3,50,00,000	చెల్లింపబడ్డ మూలధనము	రు 1,68,13,200
చందాచేసిన మూలధనము	రు 3,36,26,400	రిజర్వులు, మరియు ఇతర నిధులు	రు 1,68,13,200
		నిల్వులు, కంటింజెన్సీ నిధులు	రు 94,00,000
			4,30,2,6400

డిపాజిట్లు (30-6-41) రు 36 కోట్లకుపైగా గలవు.

ఇండియా అంతటా 130 బ్రాంచీలు నే ఆఫీసులు గలవు.

కరెంటు, ఫిక్సెడుడిపాజిట్లు తీసుకొనబడును. ప్రభుత్వపత్రాలు, అప్రూవయిన వాటాలు సరుకులపైన అడ్వాన్సు లొసంగబడును. సెక్యూరిటీలు, వాటాలు మున్నగునవి నిలువఉంచుట, కొనుట జరుగుబడును. దేశీయ మరియు స్టెర్లింగుబిల్లులుకొని వసూలు చేయబడును. దేశములోపల ఇండియాలో బ్రాంచీలు:—అలప్పె, బెంగుళూరు, కొచ్చిన్, కోయంబత్తూరు, ఎర్నాకులం, మద్రాసు, మధుర, పాల్లాచి, తిరువూరు, ఉడుమల్పేట, ట్యూటికోరిన్, ట్రిచినాపల్లి, కోయిల్పట్టి, కుంభకోణం, పాలాలు, ప్రోద్దాచలం.

హెచ్. సి. కేజ్జి, మేనేజింగ్ డైరెక్టరు.